ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

WEDNESDAY 17TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 171 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 17 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 171 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్



## సమాజంలో మహిళల పాత్ర కీలకమైనది

-మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి
-ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
-సవాళ్లు ఉన్నా..విధి నిర్వహణలో సమర్థంగా రాణింపు
-మహిళా ఉద్యోగుల సమస్యలపై 22న రౌండ్ టేబుల్ సమావేశం
-సచివాలయ ఉద్యోగుల సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ



## పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

మానవ అక్రమ రవాణాకు బలవుతున్న బాల్యం

తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్16** :పేదరికంలో జీవిస్తున్న, బలమైన కుటుంబ నిర్మాణం లేని, తక్కువ విద్య ఉన్న దిగువ సామాజిక వర్గాల వారిని లక్ష్యంగా చేసుకుని కొన్ని ముఠాలు మానవ అక్రమ రవాణా చేసి వారి చేత వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు- తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో 'హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్' అంశాలపై తెలంగాణ మీడియా అకాడమీ



## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

-మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి
-సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష
-రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన






**హైదరాబాద్,సెప్టెంబర్16** : పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో

## పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

ప్రభుత్వ సలహదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియామకం




## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

200 కోట్ల మేర ఆస్తుల గుర్తింపు
2కోట్ల నగదు పట్టివేత

## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు సీఎం అభినందనలు



## ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వండి




## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



## సమాజంలో మహిళల పాత్ర
# కీలకమైనది

హైదరాబాద్,సెప్టెంబర్16: సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు . సీతక్క, కొండా సురేఖ లు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు అభిప్రాయపడ్డారు. మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశంలో మంత్రులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని, మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత, ఒకవైపు కుటుంబ బాధ్యతలు మరొకవైపు వృత్తి బాధ్యతలు.. రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు- చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు- మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఇటీ-వలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సాగుచేసుకుంటున్న
# రైతులకే పట్టాలు

ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# పేదరికంలో ఉన్న పిల్లలే బలిపశువులు

మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో మానవ అక్రమ రవాణా సమాజంలో అత్యంత దుర్బల వర్గాల వారిపై ప్రభావం చూపుతుందన్నారు. బాధితుల్లో సగానికి పైగా బలవంతపు లేదా బాండెడ్ లేబర్లో ఉన్నారని, వారంతా వారు ఇటుక బట్టీలు, గృహ నిర్మాణం, ప్రాజెక్టు పనులు, బహుళ అంతస్తులలో పనులు, వస్త్ర కర్మాగారాలు, వ్యవసాయం లేదా రాతి గనులలో రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి మీడియా ప్రతినిధులు రిపోర్టింగ్ ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. వారంతా దళారుల చేత మోసగించినవారై అన్నారు. దళారులు వారికి కూలి పని కల్పిస్తామని ముందుగానే అత్యధిక డబ్బులు ఆశ చూపి వడ్డీ ద్వారా అప్పులు సమకూర్చి వారి జీవితాలను, వారి కుటు-ంబాలను చిన్నా భిన్నం చేస్తున్నారని ఆయన అన్నారు. వీరిని ఆయా యజమానులు మనుషులలాగా కాకుండా కేవలం వస్తువులుగా చూస్తూ, ఇసడించుకుని తక్కువ స్థాయి వ్యక్తులుగా ముద్రవేసి వారి జీవితాలను చెరిపెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దశాబ్ద కాలంగా కొన్ని కుటు-ంబాలు తరతరాలుగా బంధించబడిన శ్రమను అనుభవిస్తాయని వారికి విముక్తి కలిగేలా చూడాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. మరణించిన కార్మికుల అప్పులు వారి పిల్లలు, తోబుట్టు-వులు, తల్లిదండ్రులకు బదిలీ చేసి ఇంకా వేదిస్తున్న సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. గృహ పని మరియు నిర్మాణం వంటి తక్కువ నైపుణ్యం కలిగిన రంగాలలో పని కోరుకునే భారతీయ వలసదారులు వివిధ దేశాలకు వలసల పేరుతో కార్మికులు అక్రమ రవాణాలో చిక్కుకుంటు-న్నారని తెలిపారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (ఐజేఎం) ఎన్జీవోల బృందం మానవ అక్రమ రవాణా నేరాలకు సంబంధించిన దర్యాప్తు ఆధారాలను సేకరించడం, ప్రాణాలతో బయటపడిన వారిని విడిపించడం, అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడంలో పోలీసులకు సహకారం అందించి బాధితులకు తగు న్యాయం చేసేలా కృషి చేస్తోందని ఆ బృందం సభ్యులు ఈ శిక్షణలో బోధించారు. కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, ఒఓః మీడియా కమ్యూనికేషన్స్ అధిపతి ప్రియా అబ్రహాం, ఐజెఎస్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు
# చేరాలి

హైదరాబాద్,సెప్టెంబర్16: జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన
వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ధి పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్లో విమోచనో త్సవాలను రాజ్నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదనలు, విమర్శలు సాగుతుండేవి. అయినా తెలంగాణలో కూడా విమోచనో త్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించిం ది.

## విద్యుత్ అధికారి అంబేద్కర్ ఇంట్లో
# ఏసీబీ సోదాలు

హైదరాబాద్,సెప్టెంబర్16: ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణల నేపథ్యంలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ అంబేద్కర్ ఇల్లు, ఆయన బంధువులు, బినామీల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ (ఆఈఇ) అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఆస్తులు భారీగా బయటపడ్డాయి. ఏసీబీ బృందాలు ఒకేసారి 18 చోట్ల సోదాలు నిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఇంకా అంబేద్కర్, ఆయన బినామీలు, బంధువులకు సంబంధించిన ఇళ్లలో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు రూ. 200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు ఉన్నట్లు- ఏసీబీ గుర్తించింది. ప్రతి పనికి లంచం తీసుకునే అలవాటు అంబేద్కర్కు ఉన్నట్లు- ఆరోపణలున్నాయి. గచ్చిబౌలిలో ఉన్న అంబేద్కర్ బినామీ సతీష్ ఇంట్లో ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రూ. 2 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, గచ్చిబౌలిలో ఒక ఖరీదైన భవనాన్ని కూడా గుర్తించారు. అంతేకాకుండా, సూర్యాపేట జిల్లా పెన్పహాడ్లో అంబేద్కర్కు 10 ఎకరాల వ్యవసాయ భూమి, వెయ్యి గజాల్లో ఫామ్హౌస్ ఉన్నట్లు-గా అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు 15 బృందాలుగా విడిపోయి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో లభించిన వ్యవసాయ భూముల పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు భాగం పంచుకున్నారనే దానిపై విచారణ కొనసాగుతోంది.

## ఇంకా 2లక్షల టన్నుల
# యూరియా ఇవ్వండి

న్యూఢిల్లీ,సెప్టెంబర్16: ఈ ఖరీఫ్ సీజన్లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## ఉత్తరాఖండ్లో మరోసారి
# క్లౌడ్ బరస్ట్
### మెరుపు వరదలతో ఇళ్లు,రోడ్లు ధ్వంసం

డెహ్రాడూన్,సెప్టెంబర్16(ఆర్ఎన్ఎ):ఉత్తరాఖండ్లో మరోసారి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. డెహ్రాడూన్లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. సహస్త్రధారలో వరద ధాటికి పలువురు గల్లంతయ్యారు. వరదతో పాటు వచ్చిన బురద,ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు,దుకాణాలు, హోటళ్లు దెబ్బతిన్నాయి. రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. రిషికేశ్లో చంద్రభాగానది ప్రమాదకర స్థితిలో ప్రవహిస్తోంది. నదీ ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించారు. తమ్సా, టన్స్, సాంగ్ నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. డెహ్రూడూన్లో సహస్త్రధార ప్రాంతంలో వరదలు సంభవించి రోడ్లు కొట్టుకుపోయాయని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం మంగళవారం వెల్లడించింది. ఈ వరదల్లో చిక్కుకుపోయిన వారికి ఎస్డిఆర్ఎఫ్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. ఇక ఉత్తరాఖండ్ జిల్లాలో వరదలు రావడంతో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని సమాచారం. దేవభూమి ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో సహా వంద మందికిపైగా ప్రజలను రెస్క్యూ దళం కాపాడింది. వర్షాల వల్ల సహస్త్రధార, మాల్ దేవతా, ముస్సోరీ ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు- విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ సిబ్బంది బృందాలుగా ఏర్పడి 300 – 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా, ఈ వరదల వల్ల సహస్త్రధార, డెహ్రాడూన్లో కొత్త దకాణలు దెబ్బతిన్నాయి. ఈ వార్తవిని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్సింగ్ ధామి విచారం వ్యక్తం చేశారు. మంగళవారం డెహ్రాడూన్లో, సహస్త్రధార ప్రాంతాల్లో పర్యటించారు.



## బెట్టింగ్ యాప్స్ కేసులో
## సోనూసూద్ సహా ఇద్దరు క్రెకటర్లకు
# ఈడీ సమన్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్16: మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాగ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్నకు బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.



## ప్రిజన్ డ్యూటీమీట్ విజేతలకు
# సీఎం అభినందనలు

హైదరాబాద్,సెప్టెంబర్16: 7వ ఆలిండియా ప్రిజన్ డ్యూటీ మీట్లో వివిధ పోటీలలో పతకాలు సాధించిన వారిని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో జరిగిన పోటీలలో 133 పతకాల్లో 28 సాధించారు. ఇందులో 21 బంగారు, 4 రజతం, 3 కాంస్యంపతకాలను తెలంగాణ కైవసం చేసుకున్నది. ఈ కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, జైళ్ల విభాగం డీజీ సౌమ్య మిశ్రా, ఐజీ మురళి బాబు, వరంగల్ రేంజ్ డీఐజీ సంపత్, ఎస్పీలు శివ కుమార్ గౌడ్, కళాసాగర్, డ్యూటీ- మీట్ పోటీ విజేతలు పాల్గొన్నారు.

**అంధ విద్యార్థులకు సిఎం చేతుల మీదుగా వాద్యపరికరాలు అందచేత**

అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్లు పంపిణీ చేసారు. కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు సంగీతంలో జిల్లా యంత్రాంగం శిక్షణ అందించింది. ఈ క్రమంలో వీరంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాడిన పాటల సీడీని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు ఐఏఎస్ల బదిలీలు

హైదరాబాద్,సెప్టెంబర్16:
తెలంగాణలో నలుగురు ఐఏఎస్లను బదిలీ చేస్తూ సీఎస్ ఆదేశాలు
జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఎన్వీఎస్ రెడ్డి నియమితులయ్యారు. ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయన రెండేళ్ల పాటు- పదవిలో కొనసాగనున్నారు. ఎన్వీఎస్ రెడ్డిని హెచ్ఎంఆర్ఎండీ బాధ్యతల నుంచి రిలీవ్ చేసిన ప్రభుత్వం.. మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్కు అదనపు బాధ్యతలు అప్పగించింది. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్గా శృతి ఓజా, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్య, హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీవాత్సవకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం.రాజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్గా రాజేశ్వర్ నియమితులయ్యారు.

# పెన్షన్ పెంచాలి అని తహసిల్దార్‌కి వినతిపత్రం

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో వికలాంగులకు ఆసరా పెన్షన్ పెంపుదల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం ఓదెల తహసిల్దార్ దిరాజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం పలువురు మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు తెలంగాణలో అన్ని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని రేవంత్ రెడ్డి ఆసరా పెన్షన్ 6000 రూపాయలు కండరాల నొప్పి డయాలసిస్ తదితర వ్యాధిగ్రస్తులకు పదిహేను వేల రూపాయలు ఇవ్వాలని వినతిపత్రంలో కోరడం జరిగిందని అన్నారు అదేవిధంగా వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ ద్వారా పెన్షన్ పెంచే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో వృద్ధులకు వితంతులకు మరియు వికలాంగులకు చేయుట పెన్షన్ రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మాటలు నమ్మి ఓటు వేశామని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 20 నెలలు గడుస్తున్న వృద్ధులకు వితంతులకు వికలాంగులకు పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని చేయూత పెన్షన్ దారుల ఆగ్రహానికి గురికాకముందే వృద్ధుల కు 4000 రూపాయలు వితంతువులకు 4000 రూపాయలు గీత కార్మికులకు బీడీ కార్మికులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు చెల్లించి 20 నెలల బకాయిని కూడా వెంటనే మంజు చేసి వృద్ధులను వితంతువుల వికలాంగుల అభిమానాన్ని సూరగోణాలని వికలాంగులు వృద్ధులు వితంతువులు కోరుతున్నట్లు చెప్పారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఓదెల మండల



ఇన్చార్జి రాసపల్లి రవికుమార్ నారాయణరెడ్డి గాడిచర్ల కొమురయ్య సునీల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## నైట్ వాచ్ మెన్ గడ్డి కొమురయ్య ను తొలగించాలని ఏడి ఆఫీస్‌లో పిర్యాదు...!

**-హత్యాయత్నంపై జైలుకు వెళ్లిన టేకుర్తి**
**మోడల్ స్కూల్ నైట్ వాచ్ మెన్ గడ్డి కొమురయ్య.**
**- కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు,వారధి సొసైటీ కి ఫిర్యాదు, ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.**
**- విసుగెత్తి మోడల్ స్కూల్ ఎడి ఆఫీస్ హైదరాబాదులో పిర్యాదు.**
**- ఇప్పటికైనా తొలగించాలని బాధితుడు ఎలవేణి అనిల్ డిమాండ్.**

**కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:**

హత్యాయత్నం కేసు పైన జైలుకు వెళ్లి బెయిల్ పై బయటకు వచ్చిన టేకుర్తి మోడల్ స్కూల్లో నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న గడ్డి కొమురయ్య అనే వ్యక్తిపైన చర్యలు తీసుకోవాలని కోరుతూ భాధితుడు ఎలవేణి అనిల్ మంగళవారం ఏ డి ఆఫీస్ హైదరాబాద్ లో పిర్యాదు చేశాడు, ఎందుకంటే కేసు కోర్టు పరిధిలో ఉండగ యధావిధిగా డ్యూటీ చేస్తున్నటువంటి కొమురయ్య ను విధుల నుండి తొలగించలని కోరాడు.బాధితుడు ఎలవేని అనిల్ మాట్లాడుతూ తన భార్య తల పగలగొట్టిన కొమురయ్య డ్యూటీ చేస్తుంటే చావు బ్రతుకుల్లో ఉన్న నా భార్యని పట్టుకొని హాస్పిటల్ తిరుగుతూ వున్నానని నిందితుడికి మాత్రం పాఠశాల ప్రిన్సిపాల్, వారధి సెక్రటరీ సహకరిస్తూ ఉండటం అనేది ఆశ్చర్యానికి గురి చేస్తుందని బాధితుడు వాపోయాడు, నైట్ వాచ్ మెన్ డ్యూటీ నుండి శాశ్వతంగా తొలగించాలని వారధి



సొసైటీ సెక్రటరీకి, కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణిలో, పాఠశాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టుగా కనీసం చర్యలు తీసుకోవడం లేదని , కేసు కోర్టు పరిధిలో ఉన్నందున కేసు తేలేంతవరకీ అతని డ్యూటీ లోకి తీసుకోవద్దని మంగళవారం హైదరాబాదులోని మోడల్ స్కూల్ ఎడి ఆఫీసులో ఫిర్యాదు చేశానని బాధితుడు అనిల్ కుమార్ తెలిపార. ఇప్పటికైనా గడ్డి కొమురయ్యను తొలగించి నాకు న్యాయం చేయాలని బాధితుడు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.

## మైనార్టీల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు పాలకులు చర్యలు చేపట్టాలి

**మహిళలు ఆర్థికాభివృద్ధి సాధన దిశగా కృషిచేయాలి**
**స్వయం ఉపాధి రంగాలవైపు పేదలు దృష్టి సారించాలి**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**120మంది మైనార్టీ లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనార్టీ వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు చర్యలు చేపట్టాలని, వారి సంక్షేమంకోసం ప్రత్యేక పధకాలు రూపొందించి అమలు చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. ముస్లిం మైనార్టీ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో 120 మంది లబ్దిదారులకు మంజూరైన కుట్టు మిషన్లను



మంగళవారం కొత్తగూడెం క్లబ్బులో అందించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు వంటింటికే పారిరిమితం కాకుండా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని, ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబానికి ఆసరాగా నిలవాలన్నారు. ప్రభుత్వాలు తరచూ హామీలు ఇచ్చినా, మైనార్టీల అభివృద్ధి కోసం సరైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపించారు. మైనార్టీ పేదల కష్టాలు తగ్గించేలా చిన్న స్థాయి ఉపాధి సాధనాలు, ఆర్థిక ప్రోత్సాహం అందితేనే నిజమైన శక్తివంతమైన సమాజం నిర్మించవచ్చని తెలిపారు. మైనార్టీ సంస్థల ద్వారా పంపిణి చేస్తున్న ఈ కుట్టు మిషన్లు స్వయం ఉపాధికి పునాది వేస్తాయని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. మహిళలను, నిరుద్యోగ యువతను ప్రోత్సహించేందుకు, ఉపాధి పరికరాలు అందించేంకు స్వత్చంద సంస్థలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, తహసీల్దార్ పుల్లయ్య, నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వపథకాలు

**నియోజవర్గ ప్రజలందరికీ సమన్యాయం**
**మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం**
**ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో కూనంనేని**
**615 మందికి పట్టాలు అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తామన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జరిగిన కార్యక్రమలో కూనంనేని మాట్లాడారు. పోరాటాలు చేసి ఎన్నో సమస్యలకు పరిష్కారాలు చూపామని, ఇప్పుడు మీ అందరి అభిమానంతో ఈ నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ఎంపికయ్యాయని చెప్పారు. ఈ ప్రాంత సమస్యల కోసం, ప్రజల ప్రయోజనాలు, మేలు కోసం అనునిత్యం తపిస్తున్నామని, అసెంబ్లీలోసైతం ప్రజా సమస్యలను పెద్ద ఎత్తున లేవనెత్తి ప్రాంతాలకు అతీతంగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజక వర్గాభివృద్ధికి

అనునిత్యం తపిస్తున్నామని, అసెంబ్లీలోసైతం ప్రజా నమస్యలను పెద్ద ఎత్తున లేవనెత్తి ప్రాంతాలకు అతీతంగా మాట్లాడుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వంతో పలు మార్లు చర్చించి వీలైనన్ని నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అందర్శంగా నిలపాలనే తపనతో పలు రకాల గ్రాంట్లు ద్వారా నిధులు రాబట్టి మౌళిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతీ ఒక్కరికీ వథకాలు అందుదాయని, రాబోయేరోజుల్లో ప్రతీ ఒక్కరికీ మేవు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, మున్ముందు





విడతల వారీగా మిగిలిన వారికి కూడా అందిస్తామని చెప్పారు. ఇందులో ఎలాంటి రాగద్వేషాలు లేవని, రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించిన తర్వాతే పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజాప్రతినిధిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, నేను మీ ఇంట్లో ఒకనిగా ఉన్నానని, మీకు కష్టం వస్తే, ఆ కష్టం నాకు కూడా వచ్చినట్లే అని తెలిపారు. ఇక్కడికి వచ్చిన తల్లులంతా మీ పిల్లలను బాగా చదివించాలని, కష్టపడి పిల్లలకు చదువులు చెప్పిస్తే భవిష్యత్లో వారు ఉన్న స్థానాలకు చేరుకుంటారని, చదువే మీరు పిల్లలకు ఇచ్చే విలువైన సంపద అని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని కొత్తగూడెం మున్సిపాలిటీలోని 36 వార్డులు, పాల్వంచ మున్సిపాలిటీలకు చెందిన 24 వార్డులకు చెందిన 617 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, కార్పోరేషన్ కమీషనర్ సుజాత, ఆర్డిఓ మధు, కొత్తగూడెం తహాశిల్దార్లు పుల్లయ్య, డిఎస్పి రెహమాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# శ్రీనగర్ పంచాయతీని సుందరంగా తీర్చిదిద్దుతాం

**తుదిదశకు చేరుకున్న అంతర్గత రోడ్ల నిర్మాణం**
**రూ. 50లక్షలతో బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేపడుతున్నాం**
**రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి రూ.62.5లక్షల నిధులు మంజూరు**
**శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

ప్రజావసరాల అనుగుణంగా అభివృద్ధి పనులు పూర్తిచేసి శ్రీనగర్ గ్రామపంచాయతీని సుందరంగా తీర్చిదిద్దితామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శ్రీనగర్ గ్రామపంచాయతీలో రూ.14.5ల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తయిన రోడ్లు, డ్రైన్లను కూనంనేని ప్రారంభించారు, అనంతరం రూ.48లక్షల ఎస్సిపి, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి, రూ.50లక్షలతో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి మంగళవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా కూనంనేని మట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజురైన నిధులతో రోడ్లు, డ్రైన్ల, ప్రధాన రహదారుల నిర్మాణాలు పూర్తి చేశామని, పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. శ్రీనగర్ గ్రామపంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అంతర్గత రోడ్ల సమస్యను ముందస్తుగానే గుర్తించి నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామన్నారు. బతుకమ్మ ఘాట్ నిర్మాణం విషయంలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, పండుగవేళ మహిళల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని ఘాట్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించి నిధులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మండల నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దీటి లక్ష్మీపతి, లగడపాటి రమేష్, తూము చౌదరి, వీరబాబు, కూచిపూడి జగన్, పూణె%శీ% శ్రీనివాస్, అధికారులు అంకుబాబు, శిరీష, శ్రీనివాసరావు, రామకృష్ణ, రఘురామయ్య, వెంకటస్వామి, సాంబయ్య, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

హత్య కేసులో నిందితునికి 10 సంవత్సరముల జైలు శిక్ష విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా..కృతవరం గాజులు రామ్ బస్తికి చెందిన బడికెల నరేష్ ఫిర్యాదు ప్రకారం కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ఏరియాలో 24.10.2022 తేదీన రాత్రి 7.50 గంటలకు బడికెల సంతోష్ కుమార్ అలియాస్ బాబీ అనే వ్యక్తి పై పల్లం సాయికుమార్ ఏ జగడం సాయి తండ్రి.బాబురావు,21 సంవత్సరాలు,.గాజుల రాజ%శీ% బస్తీ, కొత్తగూడెం దాడి చేసి హత్య చేసిన ఘటనలో ఫిర్యాదు అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.అబ్బయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జీలు దాఖలు చేశారు .కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరుపక్షాల వాదోపవాదాలు విని పల్లెం సాయికుమార్ అలియాస్ జగడం సాయి పై నేరం రోజు కాగా 10 సంవత్సరాల కఠిన కారగార శిక్ష, ఒక వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు..అనంతరం ప్రస్తుత కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఇట్టి కేసు విచారణను ముందుకు సాగించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి లక్ష్మీ ప్రాసిక్యూషన్ నిర్వహించగా కోర్టు లిజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు ( కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ ) కోర్టు పిసి. హేమీ లాల్ లు సహకరించారు.

# నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీలో కూనంనేని

**పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తామన కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ మరియు 120మంది మైనార్టీ లబ్దిదారులకు కుట్టు మిషన్లు పంపిణి కార్యక్రమలో కూనంనేని మాట్లాడుతూ రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలనే తపనతో పలు రకాల గ్రాంట్లు ద్వారా నిధులు రాబట్టి మౌళిక సదుపాయాల కల్పనకు వెచ్చిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా , %ణజజదీ% చైర్మన్ కొత్వాల.శ్రీనివాసరావు, మరియు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.



# పట్టుదలతో కుంటలు కాపాడుకున్న మత్స్యకారులు







**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)**

ఓదెల మండల కేంద్రానికి చెందిన మల్లన్న చిన్న కుంట మరియు వినాయక సాగర్ బైసెట్టికుంట ను ప్రజా రవాణా కోసం నూతన నిర్మాణం లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును నిర్మిస్తూ గ్రామంలో ఉన్నటువంటి పలు కుంటలను పూడ్చే ప్రయత్నం చేశారని అది గమనించిన ఓదెల మత్స్య సహకార సంఘం సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కు మరియు మల్లికార్జున స్వామి ఆలయ ఈఓ కు వినతిపత్రం అందజేసిన సందర్భంగా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో సంఘ సభ్యులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్ తో వాదన కు దిగి నిర్మాణానికి అడ్డం వెళ్లి చట్ట ప్రకారం నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణం చేయాలని అక్రమంగా అన్యాయంగా కుంటల్లో మట్టి పోశారని వెంటనే అది తొలగించే వరకు విశ్రమించకుండా పట్టుదలతో కుంటల్లో పోసిన మట్టిని తొలగించేందుకు సాయి శక్తుల ప్రయత్నం చేసి పట్టుదలతో సాధించుకున్న మత్స్య సహకార సంఘం సభ్యులను పలు గ్రామాల మత్స్యకారులు అభినందిస్తున్నారు ముదిరాజ్ సంఘం పట్టుదల ఉంటే ఏదైనా చేయగలుగుతుందని దీంతో నిరూపించుకున్నారని పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు అదేవిధంగా ప్రతి చెరువుకు వెళ్లేందుకు మత్స్యకారులకు దారులు కూడా సాధించుకోవాలని చెరువు చికానికి వెళ్లే ప్రభుత్వ భూములు చెరువు శిఖరం మొత్తం కబ్జాకు గురవుతున్నాయని ఇదే పట్టుదలతో అలాంటి విషయాలను కూడా సాధించుకోవాలని పలువురు కోరుతున్నారు అదేవిధంగా పట్టుదలతో పనిచేస్తున్న ఓదెల మత్స్యశాఖ సహకార సంఘం ముదిరాజు సభ్యులకు. అభినందనలు వెల్లువెత్తుతున్నాయి

## రామగుండం ఎన్టిపిసికి హిందీ రాజ్ భాష లో కేంద్ర అవార్డు



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖలోని అధికారిక భాషల విభాగం ప్రకటించిన 2024%–%25 అవార్డులో, రామగుండం (కె.) పట్టణ అధికారిక భాషా అమలు కమిటీకి "ప్రశంసనీయం" కేటగిరీలో గుర్తింపు లభించింది. ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మార్గదర్శకత్వంలో, కమిటీ హిందీ భాష ప్రోత్సాహం మరియు అమలులో మంచి ఫలితాలు సాధించింది. అధికారిక భాషా విధానం అమలులో చేసిన కృషి దేశవ్యాప్తంగా ఇతర సంస్థలకు ప్రేరణగా నిలిచింది. ఈ అవార్డును అడిషనల్ జనరల్ మేనేజర్ హెచ్ ఆర్ బిజయ్ కుమార్ సిక్దార్ స్వీకరించారు.

## ఎన్టీపీసీ టౌన్ షిప్‌లో యువతి మృతి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని డి టైపు క్వార్టర్‌లో యువతి నిద్రలోనే మృతి చెందింది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టులో ఉద్యోగం చేస్తున్న పాగిడి జయరాజు కుమార్తె అనూష(29) గత కొద్ది నెలలుగా మానసికంగా అనారోగ్యంతో ఉంది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం కుమార్తె అనూష నిద్ర లేవకపోవడంతో ఆమెను నిద్రనుండి లేపే ప్రయత్నం చేయగా కదలికలు లేకపోవడంతో ఎన్టీపీసీ పీటీఎస్‌లోని ధన్వంతరి ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే అమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తండ్రి జయరాజు ఎన్టీపీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

### ఇష్టానుసారంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారని..

# తాహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్**

: రైతులు ఇసుక ట్రాక్టర్ల వలన ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని రైతులు కాల్వ శ్రీరాంపూర్ మండల తాహసిల్దార్ జగదీష్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మొట్లపల్లి గ్రామంలోని సుమారు 30 ట్రాక్టర్ లు ప్రతిరోజు మానేరు వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని, ఎలాంటి అనుమతి పత్రాలు లేకున్నా కూడా టాక్టర్ యజమానులు వారి ఇష్టానుసారంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారని

రైతులు పొలాల వెళ్లే రహదారి గుంతలమయమవుతుందని,అలాగే రైతులకు సంబంధించిన రహదరి పక్కన ఉన్నటువంటి వ్యవసాయ సంబంధించిన పైపు లైన్ ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రోజువారి వ్యవసాయ పనులో భాగంగా పొలాల వద్దకు వెళ్లాలంటే మహిళ రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతూ వెళ్లాల్సి వస్తుందని, రైతులు అందరు కలిసి ఇసుక ట్రాక్టర్ యజమానులకు పైపు లైన్లు ఉన్నటువంటి దగ్గర కనీసం మొరం పోయాలని ఎన్నిసార్లు చెప్పినా మా మాట వినకుండా ఇష్టానుసారంగా ఇసుక తరలించుకపోతున్నారని. రైతులకు తగిన న్యాయం చేయాలని తాహసిల్దార్ జగదీశ్వరరావుకు వినతిపత్రం అందజెసినట్లు వారు తెలిపారు. తాహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన



వారిలో రైతులు రూపి రెడ్డి మోహన్ రెడ్డి, దామెర మొగిలి,బెజ్జాల రామస్వామి, తిగుట్ల రాజు, ఎండి రఫీ, రామ్ రెడ్డి, బండి ఓదేలు, పాలపోషాలు, తిగుట్ల గట్టయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 16:**

జనగామలో ఈ నెల 17(బుధవారం)న జరిగే తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల సంస్కరణ సభకు హమాలీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సీఐటీయు హమాలీ జిల్లా నాయకుడు మద్దూరు యాదగిరి అన్నారు. మండలంలోని నిడిగొండ మహాలక్ష్మి గోదాంలలో పనిచేసే హమాలీలతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరులో ప్రాణాలు కోల్పోయిన అమర వీరుల సంస్కరణ సభకు హమాలీలతో పాటు వివిధ రంగాలకు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, పెండ్యాల శ్రీనివాస్, హరిబాబు, అరూరి ఐలయ్య, దొరగోళ్ల నర్సింహా, శ్రీశైలం, బుచ్చయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## యాత్ర దానం చేయండి సేవాలను ఆస్వాదించండి: పోస్టర్లు ఆవిష్కరణ

**మద్నూర్ /సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ డిపో మేనేజర్ సరిత దేవి యాత్ర దానం చేయండి ఆనందాన్ని పంచండి అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మంగళవారం రోజున సబ్ కలెక్టర్ ఛాంబర్ లొ డిపో మేనేజర్ సరిత దేవి బృందం సభ్యులు సబ్ కలెక్టర్ కిరణ్మయి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్టీసీ డిపో లొ ప్రారంభించానున్నటువంటి యాత్ర దానం చేయండి ఆనందాన్ని పొందండి యొక్క విశిష్టిత వాటి యొక్క ప్రాముఖ్యతాను సామాన్య ప్రజలకు కలుగునటువంటి ప్రయోజనాలు తెలియ జేస్తూ సబ్ కలెక్టర్ కిరణ్మయి ద్వారా పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఆర్టీసీ డిపో మేనేజర్ సరిత దేవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత అధికారుల యొక్క ఆదేశాల అనుసరంగా బాన్సువాడ డిపో సంస్థ యాత్ర దానం అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని యాత్ర దానం లొ భాగంగా పేదలకు, పాఠశాల పిల్లలకు, వయో వృద్దులకు, అనాత పిల్లలకు సేవా భాగంగా విహార యాత్రలు, దైవ దర్శనాలు, చేపించలనే ఆలోచన ధోరణి ఉన్నవారు యాత్ర దానం ద్వారా వారు బస్సులను వారం రోజుల ముందు బుకింగ్ కోసం డిపో మేనేజర్ నంబర్ 9959226020 కు సంప్రదించాలని కోరారు. రాజకీయ నాయకులు, సామజిక సేవాలు చేసే వారు ఒక నలుగురికి తమ వంతు సేవాలు అందించుదాం అనుకున్న వారు కూడా ఆర్టీసీ సంస్థ యొక్క సేవాలను సంప్రదించాలని కోరారు. వారు వెళ్లే రూటుని బట్టి అమౌంట్ చెల్లించాలని కోరారు. సబ్ కలెక్టర్ కిరణ్మయి ద్వారా యాత్ర దానం పోస్టర్ల ఆవిష్కరణలో ఆర్టీసీ డిపో మేనేజర్ సరిత దేవి, బసంత్, రాజారాం, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్స్ కిపోషణ్ బి పడాయిబి శిక్షణ కార్యక్రమం నిర్వహించినబి సిడిపిఓ అలేఖ్య పటేల్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మిలీనియం హాల్లో రామగుండం ప్రాజెక్టు లెవెల్ పోషణ్ 2.0 పక్షం అంగన్వాడీ లో భాగంగా మంగళవారం రామగుండం ప్రాజెక్టు లేవన్ అంగన్వాడి టీచర్స్ కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ప్రాజెక్టు సిడిపిఓ అలేఖ్య పటేల్ మాట్లాడుతూ పోషణ్ బి పడాయి బి శిక్షణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం సమగ్ర సంపూర్ణ అభివృద్ధి జరిగేలా సామర్థ్యాన్ని ప్రభావవంతంగా అభ్యాసన జరిగి అంగన్వాడి సెంటర్ అభ్యాస కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు సహాయ పడుతుందని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఈ విషయాలను తెలుసుకొని వారి వారి అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు తప్పకుండా వివరించాలని ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రతిరోజు పిల్లలకు సరైన పోషణ ఆహారం అందించి వారి ఎదుగుదలకు, పిల్లలు విద్యాని సక్కగా అభ్యాసించే విధంగా తీర్చిదిద్దాలని రామగుండం ప్రాజెక్టు లెవెల్ అంగన్వాడి టీచర్స్ కి వివరించడం జరిగిందని రామగుండం ప్రాజెక్టు లెవెల్ సిడిపిఓ అలేఖ్య పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అలేఖ్య పటేల్, రామగుండం ప్రాజెక్టు సూపర్వైజర్ ఎండి షరీన్, అంజలి, మమత, సరస్వతి, లక్ష్మి, జమున, సువర్ణ, విజయ, దీపిక రామగుండం ప్రాజెక్టు లెవెల్ అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన బార్ అండ్ రెస్టారెంట్లకు జరిమానా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించడం , చెత్త బహిరంగ ప్రదేశాలలో వేయడం తదితర అపరాదాలకు స్థానిక బార్ అండ్ రెస్టారెంట్ లకు రామగుండం నగర పాలక సంస్థ జరిమానా విధించింది . అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ఒ% కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు మున్సిపల్ ప్రజారోగ్య విభాగం అధికారులు మంగళ వారం సాయంత్రం పలు బార్ అండ్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నిషేధిత ప్లాస్టిక్ గ్లాసులను ఉపయోగిస్తున్న తిరుమల బార్ అండ్ రెస్టారెంట్ , రామాంజనేయ బార్ అండ్ రెస్టారెంట్ల కు రూ 5000/- చెత్త బహిరంగ ప్రదేశాలలో పడ వేసిన నాగులమ్మ బార్ అండ్ రెస్టారెంట్ కు రూ . 2000/- జరిమానా విధించారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్లు సంపత్ , నాగ భూషణం ఆద్వర్యంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , జవాన్లు అశోక్ సంపత్ , సోమేశ్ , దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం ఉక్కుపై నిర్ణయం తీసుకోండి

### కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి
### కేంద్రమంత్రులను కోరిన మంత్రి తుమ్మల

**న్యూఢిల్లీ,సెప్టెంబర్16:**



బయ్యారం ఉక్కును వినియోగించి తెలంగాణకు న్యాయం చేయాలని కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామిని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరారు. ఢిల్లీలో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ఉక్కు శాఖమంత్రి కుమారస్వామితో తుమ్మల మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ గురించి ఈ సమావేశంలో మాట్లాడారు. బయ్యారం స్టీల్ ప్లాంట్ ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్య అని పేర్కొన్నారు. అక్కడ ఉన్న మినరల్‌ను ఏ విధంగా ఉపయోగించుకుంటారో కేందప్రభుత్వం పరిశీలించి తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే, కేంద్రపౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కూడా మంత్రి తుమ్మల కలిశారు . కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు- చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెంలో కొత్త విమానాశ్రయం ఏర్పాటు- చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారని అన్నారు. ఆదిలాబాద్, వరంగల్ విమానాశ్రయాలకు భూ సేకరణ పూర్తయిందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీ-సీ ,బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ- కొత్తగూడెం లో ఏర్పాటు- చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటు-ందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బి÷-డడైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు

# తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి

**తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి.**
**తెలంగాణ సాయుధ పోరాటాన్ని హైజాక్ చేయాలని చూస్తున్న బిజెపి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ సదానందం**




**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్**
తెలంగాణ సాయధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలని, ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం డిమాండ్ చేశారు మంగళవారం రోజున పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సభ సిపిఐ పెద్దపల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణలో మాత్రం ప్రజలు నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతూ అనేక అవస్థలు పడుతున్నారని నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ,మఖ్దూం మోహియొద్దిన్లు ఇచ్చిన సాయుధ పోరాట పిలుపునందుకొని నిజాం సేనలతో దొరలు భూస్వాములతో వీరోచితంగా పోరాడి 4500 మంది కమ్యూనిస్టులు అమరులైనారని అన్నారు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య షేక్ బందగి లాంటి ఎందరో వీరుల రక్తంతో తెలంగాణ గడ్డ ఎరుపెక్కిందని అన్నారు మూడు వేల గ్రామాలు విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచారని తెలిపారు ఇంతటి చారిత్రక పోరాటాన్ని బిజెపి హైజాక్ చేయాలని చూస్తున్నదని కమ్యూనిస్టులు రజాకా ర్లతో చెలిమి చేశారని అబద్ధపు ప్రచారాలు చేస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని ఆరోపించారు. చరిత్ర తెలియని బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తే చరిత్రహీనులుగా మిగులుతారని వారన్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సాయుధ పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని వారు డిమాండ్ చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ మార్కపురి సూర్య సిపిఐ జిల్లా సమితి సభ్యులు పూసాల రమేష్ ఆరెపల్లి మానస్, కల్లేపల్లి నవీన్ చంద్రగిరి ఉదయ్ పార్టీ ప్రజాసంఘాల నాయకులు మాచర్ల అంజి బండారి సదానందం తిరుమల్ కె. శంకర్ ఎల్లయ్య రాజేష్ పెరక రాయమల్లు శివ రాము తదితరులు పాల్గొన్నారు

# పిఆర్సి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**–డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మలక రామకృష్ణారావు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:**
పిఆర్సి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి అని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మల్క రామకృష్ణారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వివిధ పాఠశాలల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ ధరలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన పిఆర్సి గడువు ముగిసిన రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నేటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే పదోన్నతులతో చీరని ఉపాధ్యాయుల ఖాళీలను తక్షణమే తిరిగి పదోన్నతులు కల్పించాలని పరిమితి లేని ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంషుద్దీన్ ఆడిట్ కమిటీ కన్వీనర్ మల్లేశ్వరరావు మండల అధ్యక్షుడు సదయ్య ప్రధాన కార్యదర్శి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ బిక్ష పెట్టిన వారిని దూషిస్తే ప్రజలు సహించరు

**–బహుజనుల ముసుకు ధరిస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:**
రాజకీయ బిక్ష పెట్టిన కన్న తండ్రి వంటి శ్రీపాద రావని దూషిస్తే ప్రజలు క్షమించరు అని పుట్ట మధును కాంగ్రెస్ శ్రేణులు హెచ్చరించారు. అలాగే బహుజన వేషం వేసుకుంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని మంత్రి నియోజకవర్గంలో శ్రీపాదరావు శ్రీధర్ బాబుల శీను బాబుల ఆధ్వర్యంలోనే మంథని నియోజక వర్గం అభివృద్ధి సాధిస్తుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.బారత రాజ్యాంగ రచయిత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధకుడు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని . అలాగే రాజకీయ బిక్ష పెట్టిన శ్రీపాదరావును దూషిస్తే ప్రజలు క్షమించరు అని కాంగ్రెస్ నాయకులు, దళిత నాయకులు కొనియాడారు.కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో గల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. నిన్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పేరిట దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. మరోమారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తమకు కూడా పుట్ట మధు చరిత్ర ఏమిటో తెలియజేసే విధంగా పుస్తకాలు రాయడం వచ్చునని గుర్తెరగాలని హెచ్చరించారు. శ్రీపాద రావు, శ్రీధర్ బాబులు పెట్టిన రాజకీయ బిక్ష కారణంగానే రాజకీయ పదవులు వచ్చాయనే విషయాన్ని విస్మరించి వారిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అన్నారు. కలిసి మెలిసి ఉన్న పెంచికల్ పేట్ గ్రామంలో ప్రజల మధ్య రాజకీయ చిచ్చు రగిల్చారని ఆరోపించారు. ఇక్కడి స్థానికంగా ఉండే కొందరు నాయకులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో అందరిని కలుపుకపోకుండా ఒంటిద్దు పోకడతో వ్యవహారించారని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామంలోని నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలని హితావు పలికారు. పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇరుగురాల శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, చైర్మన్ వైనాల రాజు, పీ. ఏ. సీ. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ సయీద్ అన్వర్,ఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ మల్యాల రాంచంద్రం గౌడ్, నాయకులు, ఎం. ఏ రఫీక్, మల్యాల తిరుపతి, , కుక్క చంద్రమౌళి, భూంపెల్లి రాజయ్య, గడప కృష్ణమూర్తి, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, బొల్లపెల్లి శంకర్ గౌడ్, రెబల్ రాజు, లింగాల రాజయ్య, సాగి శ్రీధర్ రావు, మహమ్మద్ యూసుఫ్ లల్లా, కోల నరేందర్, బాద్రపు శంకర్, నల్లెల్లి శంకర్, మల్యాల మహేష్, ఆడెపు రమేష్, తీగల రాజయ్య, నగునూరి నర్సయ్య గౌడ్, లింగాల కుమార్, వేణు, సదయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేశవరెడ్డికి ఘన సన్మానం

**– కమాన్ పూర్**



**రామగిరి( పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీకి చెందిన ప్రగతి విద్యా సంస్థల అధినేత, జిల్లా ట్రస్మ అధ్యక్షులు అబ్బ కేశవరెడ్డి ని మంగళవారం ఘన సన్మానం చేయడం జరిగింది.ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకో బడినటువంటి అబు కేశవరెడ్డి ఘనంగా శాలువాతో కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ పాఠశాల కంఫర్ట్ గ్రామర్, ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం ఆర్నకొండ వినయ్ కుమార్, చదువు వెంకట్ రెడ్డి ఘనముగా సత్కరించడం జరిగింది. గత 30 సంవత్సరాల నుండి విద్యారంగానికి చేస్తున్న సేవ లను గుర్తించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర కోయ శ్రీ హర్ష మరియు జిల్లా విద్యాధికారి మాధవి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ కేశవ రెడ్డి విద్య రంగానికి మరిన్ని సేవలు అందించాలని కమాన్ పూర్ మండల్ ప్రైవేట్ పాఠశా కంఫర్ట్ గ్రామర్ స్కూల్ మరియు ఆపిల్ కిడ్స్ పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయ బృందం వారికి కృతజ్ఞతలు తెలియపరిచారు.

# వివాహిత హత్య కేసులో నిందితుని అరెస్ట్

**– వివరాలు వెల్లడించిన డిసిపి కరుణాకర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీ పరిది వకీల్పల్లి ప్లాట్స్ లో ఆదివారం పూసల రమాదేవి అలియాస్ ప్రశాంతి హత్య కేసు లో నిందితుని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్టు పెద్దపెల్లి డిసిపీ పి. కరుణాకర్ గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ లు వెల్లడించడం జరిగింది. మంగళవారం పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా రెడ్డికాలనీకి చెందిన రమాదేవి అలియాస్ ప్రశాంతిని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్పల్లి ప్లాట్స్ కాలనీలో నివాసం ఉండే పూసల కృపాకర్ సుమారు 13 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు జాన్సన్, కుమార్తెలు జోషిత(9) జ్యోత్స ఉన్నారు.. ఏడాదిగా వీరి మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. అప్పటినుంచి భార్యాభర్తలు వేర్వేరుగా ఉంటున్నారు. రమాదేవి ఆదివారం కృపాకర్ ఇంటికి చేరుకుంది ఈ క్రమం లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ప్రతి రోజు వారి దాంపత్య వివాదాల కారణంగా కృపాకర్ మృతురాలిని చంపాలని నిర్ణహించుకొని అప్పుడు మాత్రమే తన సమస్య పరిష్కారం అవుతుంది రమాదేవి చంపాలనే ఉద్దేశ్యంతో తన ఇంట్లో ని కత్తిని తీసుకొని ఆమె తల, మెడ, తుంటి, కడుపుపై విచక్షణారహితంగా పొడిచాడు. దానితో మృతురాలి తల, మెడ, కడుపుపై తీవ్ర రక్త స్రావం జరిగి రక్తపు మడుగులో నేలపై పడి అక్కడికక్కడే మరణించింది. హత్య కు సంబందించిన సమాచారంతో వెంటనే సంఘటనా స్థలానికి గోదావరిఖని ఏసిపీ రమేశ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి నేరంకు సంబందించిన సాక్ష్యాలు, ఆధారాలు, కారణాల సమాచారం సేకరించడం జరిగింది అని ఆదివారం నిందితులను పట్టుకొని అరెస్ట్ చేయడం కూడా జరిగిందని డీసీపీ తెలిపారు. హత్య కేసులో మిగిలిన అత్తమామలను త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో సిఐ ప్రసాద్ రావు, రామగిరి ఎస్ఐలు తాడవేన శ్రీనివాస్, దివ్య పురుషోత్తం పాల్గొన్నారు..

# వీర తెలంగాణా సాయుధ పోరాటానికి వారసులు - కమ్యూనిస్టులే

**వారి పోరాట వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం**
**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు**





**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్ :**
–వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే అని,ఆ స్ఫూర్తి తో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు అన్నారు.తెలంగాణ సాయుధ పోరాట మహొత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కేసముద్రం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభకు చాగంటి కిషన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరిని తిప్పి కొట్టాలని,పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం చారిత్రాత్మిక మైనదే కాక, భవిష్యత్తు ఉద్యమాలకు మార్గ దర్శకమైనదని,ఈ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని, వారి పోరాట వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. నిజాం పాలనలో భూస్వాములకు పెత్తందార్లకు వెట్టి చేస్తూ,దుర్భర జీవితాలు గడుపుతున్న పేద ప్రజలను ఐక్యంచేసి భూమీకోసం భుక్తికోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం,రజాకార్లకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని, జాగిర్దారుల భూస్వాముల అధీనంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకొని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి,వేలాది గ్రామాలలో వెట్టిచాకిరీ నుండి ప్రజలకు విముక్తి కలిగించిన చరిత్ర కమ్యూనిస్టులకు,ఎర్ర జెండాకు ఉందని, గుర్తుచేశారు.అలాంటి మహోత్తరమైన ప్రజా పోరాటంతో ఏలాంటి సంబంధం కాని,ఆనవాళ్లు కూడ లేని బీజేపీ,హిందూ ముస్లిం మత పోరాటంగా చిత్రికారిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని అన్నారు. పీడీత ప్రజలను ఐక్యంచేసి బాంచెన్ దొర నీ కాల్మోక్త అన్న మట్టి మనుషులను చైతన్యం చేసి బానిసత్వ విముక్తి కై వారిచేత బందుకులు పట్టించి సాయుధ పోరుకు సన్నద్దులను చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. అలాంటి సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ (సిపిఐ యం) ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై మరిన్ని పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, బొబ్బల యాకోబు రెడ్డి, నీరూటి జలంధర్, జల్లే జయరాజు,జాటోద్ వెంకన్న, సోమారపు ఎల్లయ్య, కదిరే రాజు,ముద్ర కుల సారయ్య, తులసి మొగ్గ శేఖర్,చిక్కుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్పోర్ట్స్ పోటీలకు ఎంపికైన డబ్ల్యూ పిసి శ్రీలత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కూరపాటి శ్రీలత ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ మీట్ యోగ కు ఎంపికయ్యారు. అక్టోబర్ నెలలో 13 నుండి 17 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే భారత దేశ స్థాయి పోటీలలో పాల్గొనబోతుంది. గత ఫిబ్రవరిలో కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో యోగ పోటీలు జరగగా ఆమె రెండో స్థానం సాధించి రజత పథకాన్ని సాధించారు. గతంలో కూడా శ్రీలత ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఈసారి మొదటి స్థానంలో నిలిచి స్వర్ణ పథకం సాధించి మన తెలంగాణ రాష్ట్రం తో పాటు మన పెద్దపల్లి జిల్లా రామగుండం కమిషనరేట్ పేరును వ్యాపించేలా బంగారు పతకం సాధించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝు., ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్ ఆర్ ఐ శ్రీనివాస్ లు ఆకాంక్షించారు. అలాగే కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ నుండి పనిచేస్తూ జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీలతకు పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన అన్విత




**భద్రాద్రి కొత్తగూడెం/ చర్ల సెప్టెంబర్ 16/ అక్షరం న్యూస్/**
గురుదేవ్ విద్యాలయం నందు ఎనిమిదో తరగతి చదువుతున్న సిహెచ్ అన్విత నేడు భద్రాచలం నందు నిర్వహించిన జోనల్ స్థాయి ఖో ఖో క్రీడల నందు చక్కటి ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైంది. జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన అన్విత ను మండల విద్యాశాఖ అధికారి పివి రమణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి అకాడమిక్ కోఆర్డినేటర్స్ సుబ్రమణ్యం శ్రీనివాస్ లు అభినందనలు తెలియజేశారు. అన్విత ఇంతటి ఘనకార్యం సాధించడానికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు బుజ్జి బాబు లావణ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అన్విత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు గౌరవాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పలువురు అభినందనలు తెలిపారు.

# రీజినల్ స్థాయి షటిల్, టి.టి. పోటీలను ప్రారంభించిన

**–ఆర్జీ–3, ఏరియా ఇంజనీర్**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:**
రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి–3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి షటిల్ బ్యాట్మెంటన్, టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను రామగుండం–3 ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జవ్వాజి అంజయ్య, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గాయత్రి కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్**
అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఓజోన్ పొర యొక్క ప్రయోజనాలను ఓజోన్ పొర క్షీణత, ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలకు సంబంధించిన నమూనాలను, ఛార్ట్స్ ను తయారుచేసి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓజోన్ పొర అనేటువంటిది వర్షం మరియు ఎండాకాలంలో ఒక గొడుగు మనల్ని ఎలా కాపాడుతుందో ఓజోన్ పొర కూడా సూర్యుని నుండి వచ్చే యూవి కిరణాలను భూమి మీద పడకుండా కాపాడుతుందని అలాగే ఓజోన్ పొర క్షీణతకు గల కారణాలను నివారణ మార్గాలను విద్యార్థులకు వివరించారు నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే. రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పై అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ –16 అక్షరం న్యూస్**
మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమంలి పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, ఇయర్ స్పెషలిస్ట్, దేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ దోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, డిపిఓ వీరబు చ్చయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తుకు ఎవరూ బానిస కాకూడదు..

**యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలి..రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఈగల్ అనే నినాదంతో మత్తును అరికట్టిస్తుంది..**
**మాదకద్రవ్య వ్యతిరేకతపై అవగాహన ర్యాలీ అభినందనీయం..పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**




**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్**
మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి పెద్ద ఎత్తున యువతతో మసీదు చౌరస్తా, జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆ ర్యాలీలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎం.బి గార్డెన్స్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాదకద్రవ్యాల నివారణ చర్యలను మరియు మత్తుకు బానిస కాకూడదని యువతకు ఎమ్మెల్యే విజయరమణ రావు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గ మాట్లాడుతూ..పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహనను కల్పిస్తూ పెద్ద సంఖ్యలో యువతను భాగస్వామ్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. మత్తుకు ఎవరూ బానిస కావద్దని యువత దేశానికి మార్గదర్శకంగా మెదలాలని యువతకు తెలియజేశారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈగల్ అనే నినాదంతో మత్తును ప్రారదోలడానికి గట్టి సంకల్పంతో పని చేస్తున్నారని అన్నారు. యువత ముఖ్యంగా వారి తల్లిదండ్రులకు గౌరవం కల్పిస్తూ సమాజంలో గొప్ప పేరును సంపాదించాలని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా సమాజంలో ఆదర్శవంతంగా ఉండాలని ఎవరికివారు తమకు మాకెందుకులే అని అనుకోకుండా మాదకద్రవ్యాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అలాగే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేపడుతున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలందరికీ వివరించారు. మత్తు అనే పదం అంటేనే భయపడే విధంగా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ముత్యాల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు, పెద్దపల్లి డిసిపీ కరుణాకర్, ఎసిపి గజ్జి కృష్ణ, మానసిక వైద్య నిపుణులు వరప్, సిఐలు ప్రవీణ్, అనిల్, ఎస్సైలు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, టి.ఎన్.జి.వో అధ్యక్షులు బొంకూరి శంకర్, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

**మూడు కేసు లలో 23. 6 గ్రామ్స్ బంగారం, 45 తులాల వెండి వాటి విలువ 1, 93,000 రూపాయలు**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో గత కొద్ది రోజులుగా దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుని అరెస్టు వివరాలు కమిషనరేట్లో మంగళవారం డిసిపి కరుణాకర్ వెల్లడించారు. నిందితుని వివరాలుకవ్వం పల్లి అరుణ్ కుమార్ %o/తీ% రాజయ్య, 23–% మాదిగ, రమేష్ నగర్, గోదావరిఖని. స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు–3. 6 గ్రామ్స్ బంగారం దాని విలువ 1, 71,000–45 తులాల వెండి దాని విలువ 22,000– నగదు 500గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది 10,11–09–2025 రోజులలో విఠల్ నగర్ లో రాత్రి పూట ఇండ్లలో గుర్తి తెలియని వ్యక్తి దొంగతనాలకు పాల్పడినారు అని బాధితులు ఫిర్యాదు చేయగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్ ఐ లు, క్రైమ్ పార్టీ సిబ్బంది తో టీమ్ లను ఏర్పాటు చేసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టగా దానిలో భాగంగా ఈరోజు 5– ఇన్ క్లైన్ ప్రాంతంలో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి తిరుగుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు సిఐ గారు సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లగా పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని పట్టుకుని అతని తనిఖీ చేయగా బంగారం, వెండి వస్తువులు, నగదు లభించగా వాటి గురించి వివరాలు అడగగా అతని పేరు కవ్వం పల్లి అరుణ్ కుమార్ అని తన వద్ద ఉన్నవి గత రెండు రోజుల క్రితం గోదావరిఖని విఠల్ నగర్ లో దొంగతనం చేసిన ఆభరణాలని అవి అమ్మడానికి వెళుతున్నానని తెలపడం జరిగింది. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తున్నట్టు డిసిపి గారి తెలిపారు. నిందితుడు ఒక్కడే దొంగతనాలకు పాల్పడిన ఇతనికి ఎవరైనా సహకరించారా అనేది విచారణ జరుగుతుంది. సాంకేతిక పరంగా కూడా ఆధారాలు సేకరించి నిండి తునికి ఒకవేళ సహకరించినట్లయితే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




వర్కింగ్ వెళితే....నిందితుడు కవ్వం పల్లి అరుణ్ కుమార్, డిగ్రీ స్టూడెంట్. నిందితుడు చెడు అలవాట్లకు బానిసగా మారి జల్సాల కోసం సులభంగా డబ్బులు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడు. దానిలో భాగంగా విఠల్ నగర్ ప్రాంతంలో అర్ధరాత్రి సమయంలో తిరుగుతూ తాళం వేసిన ఇళ్లను గుర్తించి వెనుక డోర్ నుంచి లోపలికి వెళ్లి ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను దొంగతనాలు పాల్పడుతున్నాడు. దొంగతనం చేసిన వస్తువును అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నాడు.
ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి..రాబోయే దసరా సెలవుల సందర్భంగా విహారయాత్రలకు, బంధువుల ఇళ్లకు వెళ్లేవారు తప్పకుండా పోలీస్ వారికి సమాచారం అందించాలి. బయటకు వెళ్లేటప్పుడు మీమీ ఇండ్లలో ఉన్నటువంటి విలువైన వస్తువులను ఇండ్లలో వదిలి వెళ్లకూడదు. లాకర్లో గాని, బ్యాంక్ లలో భద్రంగా ఉంచుకోవాలి. మీ చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చి ఇంటిని గమనిస్తూ ఉండాలని తెలిపాలి. అదే విధంగా పోలీసు వారికి సమాచారం అందించినట్లయితే మీ మీ ప్రాంతాలలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని డీసీపీ తెలిపారు. దొంగతనం కేసులో నిందితుని పట్టుకోవడం కోసం కృషి చేసిన ఎస్ఐ అనూష, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రమేష్, సదానందం, కానిస్టేబుళ్లు మధు కర్, మధుసూదన్, రమేష్ లకు క్యాష్ రివార్డ్ అందజేసి డిసిపి అభినందించారు




# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి

## ఆదివాసి సంఘాల జేఏసీ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం/చర్ల సెప్టెంబర్ 16/ అక్షరం న్యూస్/**
మండల కేంద్రంలో మంగళవారం నాడు ఆదివాసి జేఏసీ ఆధ్వర్యం లో తాటి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ ఈనెల 28 న భద్రాచలంలో జరగబోయే భారీ బహిరంగ సభకు ఆదివాసి గూడెల నుంచి గ్రామాల నుంచి ఆదివాసి యువత ఆదివాసి ప్రజానీకం ఆదివాసి హక్కుల రిజర్వేషన్ ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని బహిరంగ సభలో ప్రతి ఒక్క ఆదివాసి పాల్గొన్నారు. ఆదివాసి జాతి ఐక్యతను చూపాలని భారత రాజ్యాంగం 5వ షెడ్యూలు గోండు వాన భూభాగం లో రిజర్వేషన్లు ఆదిమా తెగలకు ఎస్టీ రిజర్వేషన్లు మాత్రమే దక్కాలని 1976లో డివిజ్ గా (ఒకసారి డీనోటిఫై ట్రైబ్) గా విద్య, ఉపాధి, రాజకీయ రిజర్వేషన్ లొ చెలామణి అవుతూ ఈరోజు ఎస్టీ రిజర్వేషన్ల అవకాశాన్ని మొత్తం కూడా రాజకీయ ఆర్థిక విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో రిజర్వేషన్లను కొల్లగొడుతూ ఆదిమ జాతులకు తీవ్రమైన అన్యాయం చేకూరుస్తున్నారని లంబాడి,మ సుగాలి బంజారా సామాజిక వర్గ ప్రజలు తీవ్ర అన్యాయం చేస్తూరని ఆదివాసి జేఏసీగా మండిపడ్డారు. అనంతరం తెలంగాణ నాయకపోడు ఆర్గనైజేషన్ సెక్రటరీ పున్నం రామకృష్ణ మాట్లాడుతూ 1976లో ఎమర్జెన్సీ కాలంలో ఎటువంటి కమిషన్ లేకుండా మరియు రాష్ట్రపతి ఆర్డినెన్స్ లేకుండా దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో చేర్చారని అన్నారు. తదుపరి ఆదివాసి విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ దొర మాట్లాడుతూ లంబాడీలు వివిధ రాష్ట్రాల్లో ఓసి బిసి ఎస్సి గా చెలామణి అవుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో డినోటిఫై ట్రైబ్ గా చెలామణి అవుతూ ఎస్టీ రిజర్వేషన్లు మొత్తానికి ఒక సామాజిక వర్గమే లబ్ది పొందుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల ఉద్యమంలో ఆదివాసి యువత ముందు వరుసలో ఉండి హక్కులు రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భద్రాచలంలో సెప్టెంబర్ 28 న జరిగే ఆదివాసి భారీ బహిరంగ సభకు ఆదివాసి తుడుం దెబ్బ, నాయకపోడు గోడ్వాన సంక్షేమ పరిషత్ వివిధ ఆదివాసి సంఘాలు, ఆదివాసి ఉద్యమ నాయకులు,సంఘాల బాధ్యులు పాల్గొని బహిరంగ సభలో ఆదివాసి యువత చర్ల మండల కేంద్రంగా 26 పంచాయతీ ఆదివాసి ప్రజానీకాన్ని చైతన్యపరిచి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి జాతి ఐక్యతను చాటి చూపాలని చర్ల మండల జేఏసీగా కోరారు ఈ కార్యక్రమంలో చర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, జేఏసీ వైస్ చైర్మన్ వాసం మునసయ్య దొర, జి ఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఆదివాసి జర్నలిస్టుల ఫోరం కనితి భాను ప్రకాష్, ఆదివాసి హక్కుల పరిరక్షణ వేదిక ఇర్పరాజు ఆదివాసి అడ్వకేట్ ఫోరం సీనియర్ న్యాయవాది పార్శిక సోమరాజు దొర గొంది లీల ప్రసాద్ దొర ఎక్స్ ఎంపీపీ గొంది ముయ్యన్న బిరబోయిన శేఖర్ మడకం శేఖర్ పొడియం జగదీష్, కనితి శ్రీను, కనితి జితేంద్ర, మడప భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులు సంచరిస్తే గోశాలకే ఇక

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రోడ్లపై సంచరిస్తున్న పశువులతో ప్రమాదాలు సంభవిస్తున్న%శీ%దున జిల్లా కలెక్టర్ %ు% రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి జారీ చేసిన ఆదేశాల మేరకు వాటిని గోశాలకు తరలించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ు% కమిషనర్ (ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల్లోగా యజమానులు తమ పశువులను తోలు కెళ్లాలని ఆ తరువాత రోడ్లపై సంచరిస్తున్న వాటిని గోశాల కు తరలించడం జరుగుతుందని తెలిపారు . పశువులను తిరిగి అప్పగించడం కుదరదని తెలిపారు. కావున పశువుల యజమానులు సహకరించి రోడ్లపైకి తమ పశువులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు

# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా 15 రోజులపాటు బీజేపీ సేవా కార్యక్రమాలు

**– నియోజక వర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హన్మంతు గౌడ్ పిలుపు..!**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం**

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు 15 రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సేవా పక్వాడ్ నియోజక వర్గ కన్వీనర్ కొండపర్తి సంజీవ్ ఎన్టీపీసీ లో బిజేపి పార్టీ మండల అధ్యక్షులతో పాటు సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి బిజేపి రామగుండం ఇంచార్జీ లికందుల సంధ్యారాణిలి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లిమెరుగు హన్మంతు గౌడ్లి ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ 15 రోజుల పాటు అన్ని మండల కేంద్రాలలో వివిధ రూపాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు....7 వ తారీఖు అన్ని మండల కేంద్రాలలో రక్త దాన శిబిరాలు నిర్వహించి 75 యూనిట్ల కి తగ్గకుండా చూసుకోవాలన్నారు..18 తేదిన ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంశాలపై, మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీలో స్థాయిలో చిత్రలేఖనం మరియు శక్తికేంద్రం, మండల కేంద్రంలో ముఖ్యమైన స్థానాలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించాలన్నారు.. స్వచ్ఛభారత్ చేయడానికి ముందు పరిసరాల ఫోటో,స్వచ్ఛభారత్ నిర్వహించిన తర్వాత పరిసరాల ఫోటో, చిన్న వీడియోలు తీయాలన్నారు.

ఈ కార్యక్రమానికి స్థానిక సెలబ్రెటీలను ఆహ్వానించాలని సూచించారు..21 న నమో మారథాన్, యువమోర్చా ల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో 2-3 కి.మీ నిర్వహించాలి. యువత, విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు..25న బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, దీనదయాళ్ జీకి నివాళులు అర్పించడం చేయాలన్నారు.. జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగాలు ఇప్పించాలని డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు...27 న తేదిన దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చెయ్యాలన్నారు28 న వతేదీన విశిష్ట (పద్మశ్రీ, పద్మభూషన్, పద్మ విభూషన్, అర్జున అవార్డ్ పొందిన) వ్యక్తులకు సన్మానం02.న వ తేదీన మహాత్మా గాంధీజీకి నివాళులు- లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి, ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయ్యాలన్నారు.. ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, మేర్గు నరేష్, ఊరగొండ అపర్ణ మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ నాయకులు దండు పవన్ సాయి కొల్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సమస్యలు పట్టించుకోని అధికారులు

**ఎమ్మెల్యే గ్రామాలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరుతున్నాం.**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

అంతర్గాం మండలంలోని గ్రామాలు సమస్యల ను వెంటనే పరిష్కరించాలనిసీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్నపార్టీ జిల్లా నాయకులు ఆడెపు శంకరన్నకోడిపుంజుల లక్ష్మీమాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి గ్రామాలు సీకటిమయంగా మారారు సర్పంచులు లేక స్పెషల్ ఆఫీసర్ల పాలనలో నిధులు లేవని ఎక్కడి సమస్యలు అక్కడే నిలిచిపోయాయి వీధి దీపాలు రోడ్లు గుంతలు పడి నడవలేని పరిస్థితిలో ఉన్నాయి డ్రైనేజీలు కంపు వాసన కొడుతున్నాయి చెత్తాచెదారం దోమల తోటి కుక్కల బెదడా తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్పెషల్ ఆఫీసర్ ల ను ప్రజలు అడుగుతే నిధులు లేవని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారుస్థానిక ఎమ్మెల్యే గారు మక్కాన్సింగ్ ఠాగూర్ దృష్టి పెట్టాలని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాంగణపతి పండగ వీధి దీపాలు లేక రోడ్లన్నీ బురద మాయమై డ్రైనేజీలు కంపు కొట్టిన జరుపుకున్న పరిస్థితుల్ని ఇప్పటికైనా గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని దోమల మందు కొట్టించాలని విషరాలతో ప్రజలు బాధపడుతున్నారు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం .తెలంగాణలో ఆడబిడ్డలు గొప్పగా జరుపుకునే బతుకమ్మ పండుగ కూడా గ్రామాలలో చీకట్లో సమస్యలలో జరుపుకునే పరిస్థితి ఏర్పడుతుంది కావున తక్షణమే స్పందించి మన నియోజకవర్గ గ్రామాలలో సమస్యలను యుద్ధ ప్రాతిపదిక పరిష్కరించాలనిబతుకమ్మ చీరలు కూడా తక్షణమే ఆడబిడ్డలకు అందించాలని ఎమ్మెల్యేను కోరుతున్నాం.

లేని యెడల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాం కార్యక్రమంలో బుదరాపు దేవయ్య రామయ్య మార్త రాదక్క కొట్టే స్వరూప రాజమ్మ పద్మ సుమలత నిర్మల సరిత మమత తిరుమల లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతులకు సరిపడ యూరియాను వెంటనే సప్లై చేయాలి

**వర్షాలతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**

**మేరుగు చంద్రయ్య, అఖిల భారత రైతు-కూలీ సంఘం రాష్ట్ర నాయకులు**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

"అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎ.ఐ.కె.ఎం.ఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యాన అంతర్గాం మండలం, పెద్దంపేట్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యుల సమావేశం జరిగింది, ఈ సందర్భంగా "అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎ.ఐ.కె.ఎం.ఎస్)" రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య మాట్లాడుతూ.. రైతులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరకు ఎరువుల దుకాణాలు ముందు, కో-ఆపరేటివ్ సొసైటీల ముందు బారులు తీరి నిలబడుతున్నా యూరియా అందటం లేదనీ, కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి పాలకులు యూరియాను సరియైన సమయం లో అందించాల్సిన కోట అందించలేదనీ, రాష్ట్రానికి కేటాయించిన కోట 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాకు గాను కేవలం 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను మాత్రమే ఇవ్వగలిగారనీ, 3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఏర్పడిందనీ ఫలితంగా రైతులు వేసుకున్న పంటలకు సకాలంలో యూరియాను అందించక పంటలు నష్టపోతున్నారనీ, టైం కు అందించకపోవడం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం యొక్క వైఫల్యం మని దుయ్యబట్టారు, ఇప్పటికైనా యూరియాను తక్షణమే రైతులకు సప్లైచేసి ఆదుకోవలసిందిగా డిమాండ్ చేసారు.

అదేవిధంగా ప్రతీరోజు కురుస్తున్న భారీ వర్షాల వల్ల రాష్ట్రంలో 13 జిల్లాల్లో రైతులు పంట నష్టపోయిన పరిస్థితి ఏర్పడినది, వేసుకున్న పంట నీటి పాలై పొలాల్లో ఇసుకమేటలు నిండి రైతాంగానికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నాయనీ, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారంగా 50వేల రూపాయల సహాయం చేయాలనీ అన్నారు.

అమెరికా భారత్ పరస్పర ఒప్పందాల్లో భాగంగా వ్యవసాయంపై ప్రభావం వేసే విధంగా అమెరికా పత్తి దిగుమతిపై ఎత్తివేసిన 11% సుంకాలను పునరుద్ధరించాలనీ, పత్తి పంట కనీస మద్దతు ధరను రూ 10075 /- ప్రకటించాలనీ, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం వ్యవసాయ ఉత్పత్తు కనీస మద్దతు ధరలు %జ%2ం50% ప్రకారం నిర్ణయించాలనీ, నూతన వ్యవసాయ మార్కెట్ విధాన చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు,

అలాగే పోడు భూముల సాగుదారులకు పట్టాలిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యధర్శి ఇ నరేష్, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి మల్లేష్, నాయకులు ఎడ్ల రవికుమార్, బోనాల లింగయ్య, తూల్ల లింగయ్య, ఆరుముల్ల శంకర్, పి గట్టయ్య రైతు-కూలీలు పాల్గొన్నారు.

## శ్రీహర్ష వర్ధంతి సందర్భంగా ప్రైమరీ స్కూల్ పిల్లలకు ప్లేట్లు గ్లాసులు వంట సామాగ్రి పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కొక్కిరాల శ్రీహర్ష 13వ వర్ధంతి సందర్భంగా వీర్ల పల్లె ప్రైమరీ స్కూల్లో మంగళవారం ప్లేట్స్ గ్లాసులు వంట సామాగ్రి పంపిణీ చేశారు. స్కూల్ పిల్లలందరికీ పనులు స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాల రమాదేవి శ్రీనివాసరావు దంపతులు అలాగే మేనమామలు నారాయణరావు వేణుగోపాల రావు బంధుమిత్రులు పిట్టలరమేష్ అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా శ్రీహర్షవర్ధంతి సందర్భంగా పేద పాఠశాలల పిల్లలకు పుస్తకాలు ఇతర సామాగ్రి పంపిణీ చేస్తున్నారు.

## కరాటే విజేతలను అభినందించిన సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు దుర్గం ప్రమీల నగేష్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

స్థానిక ఎన్టిపిసి విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీకి చెందిన పలువురు విద్యార్థులు కరాటే బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ 2025 తో పాటు బంగారు, రజత , కాంస్య పతకాలు సాధించగా వారికి మంగళవారం యుపిఎస్ దుర్గయ్య పల్లి పాఠశాలలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు దుర్గం ప్రమీల నగేష్ లు హాజరై విజేతలను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 14న హైదరాబాదులో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఎన్టిపిసికి చెందిన మల్లేపల్లి మంజునాథ్ కరాటే బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ 2025 సాధించడం గర్వకారణం అని అన్నారు. కటాస్ లో జోష్ణ శ్రీ, సహస్ర, సోహన్, సమీర్ సింగ్ ,శ్రీనిషా, సహస్రత్, అనీష్ ,నిహాన్,, నిహంత్ ఠాకూర్ యుక్త గోల్డ్ మెడల్ (ప్రథమ బహుమతులు) ఠాకూర్ మహి కారుణ్య స్వాతి శ్రీనిధి హర్షిత్ మోక్షిత్ ద్వితీయ బహుమతులు లిఖిత్ ఆరో రీసా ఆదిత్య సాకృతి అభ్యుదయలు తృతీయ బహుమతులు, స్పారింగ్ కమిటీ విభాగంలో గౌతం, మంజునాథ్, సహస్ర, వైష్ణవి హర్షవర్ధన్ అక్షిత్ ప్రథమ బహుమతులు శ్రీవల్లి, సాత్విక ద్వితీయ స్థానాలు ద్విజేష్ అర్చన లక్ష్మీ శ్రీ హర్ష అశ్విత సాయిలు తృతీయ బహుమతులు సాధించినందుకు అభినందిస్తున్నామన్నారు మాస్టర్ సురేష్, మాస్టర్ రాముల కృషి, శిక్షణ, ప్రతిభతో వీరంతా విజేతలుగా నిలిచారని ,ఈ విజయంతో ఎన్టిపిసి జాతీయ స్థాయిలో కీర్తించబడుతుందని అన్నారు. కరాటే బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ 2025 సాధించిన మల్లేపల్లి మంజునాథ్ ను, బ్లాక్ బెల్ట్ గ్రాండ్ శ్రీవల్లిని, శిక్షణ అందించిన కోచ్ బోయపోతు రాము మాస్టర్ ను శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు.. మిగతా విద్యార్థులందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కరాటే కోచ్ రాము మాస్టర్ మాట్లాడుతూ సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ చైర్మన్ దంపతులు దుర్గం ప్రమీల నగేష్ లు మా విద్యార్థులను మమ్మల్ని ప్రోత్సహించి సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు, పట్టుదల, క్రమశిక్షణతో నిరంతరం కష్టపడితే ప్రతి ఒక్కరూ విజేతలుగా నిలుస్తారని తెలిపారు, మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి, మంచి ఆరోగ్యానికి, కరాటే దోహదం చేస్తుందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి యువరాజ్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ప్లాంట్లో మరణించిన కార్మికుని కుటుంబానికి కాంట్రాక్టర్లు ఆర్థిక సహాయం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం డి ఎం ప్లాంట్లో పనిచేస్తూ గత కొద్ది రోజుల క్రితం పని స్థలంలోనే గుండెపోటుతో మరణించిన శ్రీకాంత్ కుటుంబానికి కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ అసోసేషన్ ఆర్థిక సహాయం చేశారు. యూనియన్లతో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ తో ఉన్న అగ్రిమెంట్ మేరకు 7,50,000 లక్షల మొత్తం నుంచి కాంట్రాక్టర్ రాజ్కుమార్ 3,20,000 ముడు లక్ష ఇరువైల చెక్కును మంగళవారం సాయంత్రం టెంపరరీ టౌన్షిప్ లోని కాంట్రాక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అందజేశారు. .మిగతా మొత్తం అమౌంట్ ను కాంట్రాక్టర్ అసోషెషన్ వారు ఇస్తామని ఒప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్యారెక్టర్ ఏలియనీ.నారాయణ, పెరం,రమేష్,మేకల,మల్లేష్, రాధాకృష్ణ, కిషన్ రావు, రాజ్ కుమార్, జె ఏ సి నాయకులు ఇజ్జగిరి. భూమయ్య, నామాని శంకర్, చిలుక శంకర్. ,పాల్గొన్నారు

## ప్రమాదల నివారణకు రోడ్లపై గుంతలు,పిచ్చి మొక్కలను తొలగించిన పోలీస్ అధికారులు

**మహబూబాబాద్ /కేసముద్రం/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్ :-**





మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ప్రధాన రహదారుల్లో ఏర్పడిన క్రాక్స్, గుంతలను మట్టితో పూడ్చి, రోడ్డు ఇరువైపులా పెరిగి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిడం జరిగింది. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సరవయ్య ఎస్. ఐ నరేష్, సిబ్బంది తాళ్లపూసపల్లి నుండి కేసముద్రం వరకు రోడ్డు క్లియర్ చేయడం జరిగింది.

# డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకలను విజయ వంతం చేయండి

**-రిటైర్డ్ ఉపాధ్యాయులు చక్రవర్తి, రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఖాదర్....**

**-కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్వర్ణోత్సవ లోగో ఆవిష్కరణ...**

**పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సహకరించాలి - పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ ...**



**పాల్వంచ/కిన్నెరసాని అక్షరం న్యూస్ / సెప్టెంబర్ 16 :** కిన్నెరసాని గిరిజన గురుకుల పాఠశాల స్థాపనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకల కోసం ప్రత్యేక లోగోను మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ చక్రవర్తి, రిటైర్డ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఖాదర్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఆనందాన్ని వ్యక్తం చేశారు. లోగో ఆవిష్కరణ అనంతరం పలువురు ప్రసంగిస్తూ స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైర్డ్ టీచర్ చక్రవర్తి మాట్లాడుతూ, ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో నిర్వర్తించి స్వర్ణోత్సవా లను విజయ వంతం చేయాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ, గత అయిదు దశాబ్దాలుగా ఈ విద్యాసంస్థ వేలాది గ్రామీణ విద్యార్థుల జీవితాలను వెలిగించిందని, భవిష్యత్తులోనూ పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. సమావేశంలో అందరూ ఏకగ్రీవంగా ముందుకు వచ్చి డిసెంబర్ 28న జరగనున్న స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్, వెంకటరత్నం, శ్రీనివాస్ కుమార్, ఎం. సత్యనారాయణ తదితర పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, వివిధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సెల్ మార్ట్‌లో దసరా, దీపావళికి అద్భుత ఆఫర్లు




**మహబూబాబాద్/కేసముద్రం/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:-** కేసముద్రం మున్సిపాలిటీ అంబేద్కర్ సెంటర్ దగ్గరలోని భద్రకాళి షాపింగ్ మాల్ ఎదురుగా గల సెల్ మార్ట్ లో దసరా,దీపావళి పండుగలను పురస్కరించుకొని ముందస్తుగా అన్ని రకాల సెల్ ఫోన్లపై ఆన్ లైన్ ధరల కన్నా తక్కువ ధరలకే,అద్భుతమైన ఆఫర్లతోపాటు ప్రతి మొబైల్ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతి ఇవ్వడం జరుగుతుందని సెల్ మార్ట్ యజమాని దాసరి ఉమేష్ తెలిపారు.మొబైల్స్ తో పాటు అన్ని రకాల స్మార్ట్ టీవీలు, వాటర్ ప్రూఫ్ స్మార్ట్ ఫోన్స్ కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.మొబైల్ పై గాని,స్మార్ట్ టీవీలకు గాని బజాజ్ ఫైనాన్స్,టీవీఎస్ ఫైనాన్స్ ల నుండి సులభ వాయిదా పద్ధతిలో మొబైల్స్, స్మార్ట్ టీవీలు లభించునని తెలిపారు.

# ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు







**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ (రామగుండం %ద% తెలంగాణ) ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం రాత్రి కాకతీయ ఫంక్షన్ హాల్ లో ఇంజనీర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ముఖ్య అతిథిగా, రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్.కె. సమంత ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్టిపిసి లాంటి విద్యుత్ సంస్థలను నిర్మించడంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో ఉందని మగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ఝా అన్నారు. కార్యక్రమాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నితీష్ కుమార్, అధ్యక్షుడు మహేంద్ర కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంజినీర్లు దేశ నిర్మాణంలో పోషిస్తున్న పాత్ర, అలాగే స్థిరమైన అభివృద్ధిలో ఎన్టీపీసీ చేస్తున్న కృషిని ప్రధాన అతిథులు, ప్రత్యేక అతిథులు, ప్రధాన కార్యదర్శి ప్రసంగాల్లో వివరించారు.తరువాత సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది.

# బాధిత కుటుంబానికి పీఎం జె జె బి వై యొక్క క్లైమ్ రూ 2 లక్షల చెక్కు అందజేత



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్ :-** అర్పణపల్లి గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఖాతాదారు బబ్బూరు యాకలక్ష్మీ ఇటీవల అకాలమరణం చెందినారు. బబ్బూరు యాకలక్ష్మీ యూనియన్ బ్యాంక్ తరుపున కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి ఎం జె జె బి వై స్కీమ్ రూ.436/నమోదు చేసుకున్నారు.తన మరణంతో తన పేరు మీద తీసుకున్న స్కీమ్ యొక్క క్లైమ్ మొత్తం 2 లక్షల రూపాయలు ఖాతాదారు నామినీ అయిన బబ్బూరు రవి కి యు బి ఐ కేసముద్రం బ్రాంచ్ మేనేజర్ అందిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు అందరూ కూడా పి ఎం జె జె బి వై పీఎం ఎస్బిఐ, ఏపీ వై స్కీమ్ లు నమోదు చేసుకోవాలని తద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అర్పణపల్లి బ్యాంకుమిత్ర సింగని యాదమ్మ కూడా పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్



**మహబూబాబాద్/కేసముద్రం/సెప్టెంబర్ 16/ అక్షరం న్యూస్:-** కల్వల మోడల్ స్కూల్ కళాశాలలో ఎలక్షన్ పై విద్యార్థులకు అవగాహన కోసం ప్రిన్సిపాల్ పరిమి నవీన్ పర్యవేక్షణ లో మంగళ వారం మాక్ పోలింగ్ నిర్వహించారు.ఎన్నికల ర్పణ,పోలింగ్,ఈవీఎంపై ఓటింగ్ విధానం,కౌంటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ కొనసాగించారు. దేశంలో రాష్ట్రంలో,స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎలా జరుగుతాయో ప్రత్యక్షంగా చూపించారు. పిల్లల నుండి పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ వేయించారు.నియమావళి,ఓటర్ లిస్ట్,బ్యాలెట్ పేపర్ ద్వారా మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల తరహాలో నిర్వహించారు.విద్యార్థులంతా ఓటు వేశారు.ఎలక్షన్ అధికారిగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు యాకయ్య, శ్వేత, విజయ కుమారి, పూర్ణచంద్ర లను ప్రిన్సిపాల్ పరిమి నవీన్ అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,,నరసయ్య, దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ లలిత, ప్రవళిక,అరుణ బాయ్, కృష్ణ నాయక్,పార్థసారథి, వీరబాబు,దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, రేణుక,విద్యార్థులు తేజశ్రీ, శివాని యశ్వంత్ యాకాంబరం,నవీన్,వర్షిని,పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 16:** రఘునాథపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియ శ్రీహరి సహకారంతో మంజూరయిన వంద మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. బాషుమియా, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి, యాదరాములు, నీలం యువరాజ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కదారి రవి, కదారి చినవాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# దియా రెస్టారెంట్‌పై చర్యలు తీసుకోండి

**- గ్రామ సెక్రెటరీ వినతి పత్రం అందజేసిన మాజీ వార్డ్ సభ్యుడు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 16 అక్షరం న్యూస్:** రామగిరి మండలం పన్నూరు గ్రామ పరిధిలో ఉన్న దియా ఫ్యామిలీ రెస్టారెంట్ లో వాడకం చేసిన నీటిని బయటికి వదులుతున్నారు దాని వలన దుర్వాసన, దోమలు ఈగలతో సమీప గ్రామ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే రెస్టారెంట్ పై చర్యలు తీసుకుని నీరు బయటికి రాకుండా చూడాలని మంగళవారం పన్నూరు పంచాయతీ సెక్రెటరీ ప్రేమలతకి వినతి పత్రం అందజేసిన గ్రామ మూడో వార్డు సభ్యులు పల్లె మణిదీప్ గౌడ్.

# ఓజోన్ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ఎన్టిపిసి




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్టీపీసీ రామగుండం %ద% తెలంగాణ తరఫున పెద్ద ఎత్తున మొకలు నాటే కార్యక్రమం జరిగింది. పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని కాకతీయ ఫంక్షన్ హాల్ సమీపంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం %ద% తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత చెట్టు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జీఎమ్ (ఓ%ద%ఎం) ముఖుల్ రాయ్, జీఎమ్ (ఓ%ద%ఎం) మణీష్ అగర్వాల్, జీఎమ్ (ప్రాజెక్ట్) వినోయ్ జోన్, జీఎమ్ (మెయింటెనెన్స్) అవిజిత్ దత్తా తదితర సీనియర్ అధికారులు వృక్షారోపణలో పాల్గొన్నారు. యూనియన్, సంఘ ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి, సమాజ సంక్షేమం పట్ల ఎన్టీపీసీ యొక్క కట్టుబాటుకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన భవిష్యత్తు నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.




# పని సుదర్శన్ ముదిరాజును సన్మానించిన చెట్ల శ్రీనివాస్ ముదిరాజ్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్) ఓదెల** మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన అక్షరం పత్రిక రిపోర్టర్ పణి సుదర్శన్ ముదిరాజును గూడెం గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మరియు పిట్టల ఎల్లయ్య పల్లె మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మొట్ట మొదటిసారిగా ముదిరాజ్ ముద్దుబిడ్డ ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు చాలా గర్వంగా ఉందని అంచలంచలుగా ఎదిగి ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు వారికి ప్రత్యేక శుభాకాంక్షలు అని అన్నారు ఈ సందర్భంగా పిట్టల ఎల్లయ్యపల్లి మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ మాట్లాడుతూ. మండలంలోని కొమిర గ్రామానికి చెందిన పణి సుదర్శన్ ముదిరాజు అక్షరం రిపోర్టర్ ఇటీవల జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగిందని దానికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు అదేవిధంగా ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా జర్నలిస్టులు పనిచేస్తారన్నారు. జర్నలిస్టు వృత్తి సమాజంలో వెలకట్టలేనిదని నిత్యం సమస్యలపై పరిశీలిస్తూ ప్రజలకు తెలిసే విధంగా కృషి చేస్తారన్నారు. పణి సుదర్శన్ ముదిరాజ్ అక్షరం దినపత్రికలో పనిచేయడం అభినందనీయమని మరిన్ని పదవులు అధిరోహించి సదా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ పిట్టలల్లే మాజీ సర్పంచ్ పిట్టల సరిత రవికుమార్ చిట్ల రాము ముదిరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 16:** మండల కేంద్రానికి చెందిన హమాలీ కదారి అంజనేయులు (55) అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని కుటుంబ సభ్యులను పలువురు మంగళవారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి మండల కేంద్రానికి చెందిన అన్నపు రంజిత్ ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో అన్నపు సందీప్. సతీష్, గండికోట నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# అర్నకొండ - మల్యాల డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 50 కోట్లు మంజూరు

- మంజూరు చేపించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- దశాబ్దాల కళ సాకారం
- ఆర్నకొండలో బిజెపి సంబరాలు



చొప్పదండి/ కరీంనగర్, సెప్టెంబర్ 16 (అక్షరం న్యూస్)

చొప్పదండి నియోజకవర్గములోని ఆర్నకొండ నుంచి మల్యాల రోడ్డు రూట్ ప్రజల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది. అర్నకొండ నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు 30 కిలోమీటర్ల మేర ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చి కొత్తగా నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం రూ. 50 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర రహదారుల మౌలిక వసతుల నిధుల నుండి మంజూరి లభించడంతో చొప్పదండి రూరల్ మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు స్థానికులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. గతంలో ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండటం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు తీరనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల సమీప గ్రామాల ప్రజల రవాణా సమస్యలు తీరుతాయని, గోపాలరావుపేట ఒక వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. జూలపల్లి, ధర్మారం, చొప్పదండి మండలాల ప్రజలు రామడుగు, పెగడపల్లి, మల్యాల, జగిత్యాల వంటి పట్టణాలకు, అలాగే కొండగట్టు, వేములవాడ వంటి పుణ్యక్షేత్రాలకు సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ పంట ఉత్పత్తులను తరలించడానికి, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రయాణించడానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన బీజేపీ నాయకులు: తెలంగాణ రాష్ట్రానికి మొత్తం 868 కోట్ల నిధులు మంజూరు కాగా కేవలం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోనే 150 కోట్లు వచ్చాయని ఇందులో మూడో వంతు 50 కోట్ల రూపాయలు చొప్పదండి నియోజకవర్గానికి రావడం అనందకరమనిఈ రోడ్డు మంజూరు కోసం ప్రత్యేక శ్రద్ధ వహించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీకి, కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి ఈ సందర్భంగా బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్నకొండ నుండి రాగంపేట, గోపాలరావుపేట, బూరుగుపల్లి మీదుగా మల్యాల క్రాస్ రోడ్డు వరకు ఉన్న ఈ సింగిల్ రోడ్డు అధ్వాన్నంగా మారడంతో, డబుల్ రోడ్డుగా మార్చాలని అనేక సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందుతున్నాయి. ఈ రోడ్డు కోసం గతంలో కూడా సింగిరెడ్డి కృష్ణారెడ్డి నాయకత్వంలో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించడంతోపాటు ఎన్నోసార్లు బీజేపీ నాయకులు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. ఎట్టకేలకు డబుల్ రోడ్డు మంజూరు కావడంతో ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో, బీజేపీ రూరల్ మండల అధ్యక్షులు మహేష్, దేశాయిపేట తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, స్థానిక సంస్థల జెడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య మాజీ మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి, బైరగోని కిట్టు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, దామెర మధుసూదన్ రెడ్డి, సింగసాని కనకయ్య, గసిగంటి రవి, గొల్లపల్లి మునీందర్, దీకొండ శంకర్, మేకల రాములు, మల్లేశం, వెంకటేష్, దూస చిరంజీవి, పరశురాం , అశోక్ , ఇరుకుల రాజు, బాబు తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా తోట సతీష్



కరీంనగర్ /చిగురుమామిడి /సెప్టెంబర్ 16 ( అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా తోట సతీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మరియు ఉపాధ్యక్షుడిగా నిడిగొండ రమేష్, కార్యదర్శిగా సుధగొని సంపత్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు తోట సతీష్ మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాదె రఘు నాథ్ రెడ్డి, కాంతలు శ్రీనివాస్ రెడ్డి, భీమర లక్ష్మణ్, ఎస్కే. సిరాజ్,సుధగొని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, మొగిలి, చెప్యాల సంతోష్, కూన సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఓదెల మండలం ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా విస్తరించాలి కలవేనా శంకర్




ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 16

(అక్షరం న్యూస్) ఓదెల మండల ప్రజల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా విస్తరించాలని కలవెన శంకర్ కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో సరైన వైద్య సదుపాయాలు లేక పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు ఎదురయ్యే ప్రమాదాలు, పాము కాట్లు, ప్రసూతి అత్యవసరాలు, గుండెపోటు వంటి అనుకోని పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందక, దూర ప్రాంతాలకు తరలించేవరకు ప్రాణాలపై ముప్పు నెలకొంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 24 గంటల ఆసుపత్రి కేవలం ఒక స్టాఫ్ నర్స్ ఆధ్వర్యంలో మాత్రమే నడుస్తున్నందున, దీని ద్వారా కలిగే ప్రయోజనం చాలా పరిమితం అవుతోంది. చిన్న చిన్న అత్యవసరాలకే సమీప పట్టణాలకు తరలించక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు. దానికి బదులుగా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటవుతే వైద్య నిపుణుల బృందం అందుబాటులోకి వస్తుంది. ఎక్స్‌రే, స్కానింగ్, గర్భిణీ స్త్రీల ప్రసూతి సేవలు, పిల్లల వైద్య విభాగం, అత్యవసర చికిత్సా విభాగం, శస్త్రచికిత్సా సదుపాయాలు లభిస్తాయి. దీంతో మండల ప్రజలు తగిన వైద్య సేవలను స్థానికంగానే పొందే వీలుంటుందని ఓదెల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు కలవేని శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల ఓదెల కంటే తక్కువ జనాభా ఉన్న మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట గ్రామంలోనే ప్రభుత్వం 50 పడకల ఆసుపత్రిని మంజూరు చేయడం స్థానికులకు ఆశలు కలిగించింది. అదే విధంగా ఓదెలలో కూడా 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు పూర్తిగా సాధ్యమని భావిస్తున్నారు. అందువల్ల ఎమ్మెల్యే విజయరామనరావు చొరవ తీసుకుని ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఆసుపత్రి విస్తరణ చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. అని అన్నారు

## ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసిన ఓ పార్టీ నాయకుడు

### న్యాయం చేయాలనీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు అయినా బాధితురాలు



సిద్దిపేట్/హుస్నాబాద్/సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్)

గత 4 సంవత్సరాల క్రితం హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన ఒక మహిళా తన సమస్య చెప్పుకోడానికి వస్తే సిపిఐ పార్టీ కి చెందిన నాయకుడు గడిపే మల్లేష్ తన సమస్య తీర్చకుండానే ఆమెకి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్త అని నమ్మించి తన వద్ద నుండి ముందస్తుగా 15,000 రూపాయలు తీసుకుని 4 సంవత్సరాలనుండి దాటావేస్తూ ఉద్యోగం ఇప్పించకుండా బాధితురాలికి ఎలాంటి న్యాయం చేయకుండా తిప్పుకుంటున్నాడని,అనేక సార్లు ఫోన్ లు చేసిన కూడా స్పందించడం లేదని బాధపడుతూ మోసపోయిన అని గ్రహించిన బాధిత మహిళా మంగళవారం తనకు న్యాయం చేయాలనీ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది.పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎలాంటి రసీదు ఇవ్వలేదని బాధితురాలు వాపోయింది.

## గుర్తింపు యూనియన్ ఎన్నికలు దగ్గర పడుతున్న కనిపించని కోలాహలం... నామమాత్రపు ప్రచారం...

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 25న ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ జరుగుతున్నాయి. ఎన్నికల్లో ప్రస్తుత అధికారంలో ఉన్న ఐ ఎన్ టి యు సి అనుబంధ ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్, బి ఎం ఎస్, హెచ్ఎంఎస్ మద్దతుతో సిఐటియు మూడు యూనియన్లు బరిలోకి వచ్చాయి. ఎన్నికలకు కేవలం ఏడు రోజులకు సమయం మాత్రమే ఉండగా ప్రచారం మాత్రం అంతంత మాత్రమే కనిపిస్తోంది. గతంలో మాదిరిగా ప్రచార ఆర్భాటం కనిపించడం లేదు. కేవలం 212 ఓట్లు మాత్రమే ఉన్న ఈ ఎన్నికల్లో ప్రస్తుతం బ్యానర్లు జెండాలు మాత్రమే కట్టారు. ఐఎన్టీయూసీ గుర్తింపు యూనియన్ వాల్ పోస్టర్లు కరపత్రాలు డోర్ పోస్టర్లు ప్రచారం చేస్తున్నారు. బి ఎం ఎస్ తన ఎన్బిసి మెంబర్ను తీసుకొచ్చి ఉద్యోగుల్లో తాము బలమైన పోటీదారులమని నిరూపించింది. యూనియన్ కార్యాలయాల వద్ద కూడా హడావిడి కనిపించడం లేదు. గతంలో జరిగిన ఎన్నికల్లో ఏ యూనియన్ కు మద్దతు లేని ఉద్యోగులను కలిసి వారినీ తమకు మద్దతు ఇవ్వాల్సిందని చుట్టూ తిరిగేవారు. డిపార్ట్మెంట్ల వారీగా ఉద్యోగులు వాహనాలకు జెండాలు కట్టుకుని ప్రచారం చేసేవారు. రోజు సాయంత్రం గ్రూప్ మీటింగ్లు డిపార్ట్మెంట్ మీటింగ్లు గెట్ టుగెదర్ లతో పండగ వాతావరణం కనిపించేది. విందు భోజనాలు లంచ్ భోజనాలు ఏర్పాటుచేసి ఉద్యోగులను ఆహ్వానించేవారు. ఎవరివి ఎందుకు ఏ ఏ ఉద్యోగి వచ్చాడనేది ఆరా తీసేవారు. తెల్లారి వెళ్లి మళ్లీ ఆ ఉద్యోగం కలిసి తమ యూనియన్ కు మద్దతు ఇవ్వాలని ఏమైనా అవసరాలు ఉంటే డిమాండ్లు ఉంటే ప్రమోషన్లు తదితర విషయాలపై చర్చించేవారు. హామీ ఇచ్చేవారు. యూనియన్లు కూడా తమ రాష్ట్ర జాతీయ నాయకులను ప్రచారానికి ఆహ్వానించేవారు. సీనియర్ కార్మికులు కొంతమంది గతంలో యూనియన్ ఎన్నికలు అంటే ఎలా ఉండేవి అని జ్ఞాపకం చేసుకుంటున్నారు. ఉద్యోగ జీవితంలో ఈ యూనియన్ల ఎన్నికలు ఒక మరుపురాని తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోయేవి. ఎన్టిపిసి ఎన్నికలంటే రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సింగరేణి ఎఫ్సీఐ లో కూడా చర్చనీయాంశంగా ఉండేది. ఏ యూనియన్ గెలుస్తుంది అనే అంశంపై చర్చలు జరిగేవి. ఉద్యోగుల సంఖ్య బాగా తగ్గిపోవడంతో పరిస్థితి ఈ విధంగా తయారయింది. కొంతమంది ఎన్నికల సమయంలో యూనియన్లు మారేవారు. కులం మతం తదితర అంశాల ఆధారంగా కూడా ఈ చేరికలు జరిగేవి. ఐ ఎన్ టి యు సి బలమైన యూనియన్ గా బరిలో నిలుస్తుండగా అనేకసార్లు మిగతా యూనియన్లు అన్ని జట్టు కట్టి పోటీ చేసేవి.

## ద్విచక్ర వాహనం పై నుండి పడి వ్యక్తి మృతి

కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:



ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడి మాదం రత్నాకర్(40) అనే మృతి చెందినట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామానికి చెందిన మాదం రత్నాకర్ కల్లుపల్లి గ్రామానికి బూజనూరు గ్రామం మీదుగా వెళు తుండగా ఎదురుగా వస్తున్న కుక్కలను తప్పించబోయి ద్విచక్ర వాహనం పై నుండి కింద పడిపోగా తీవ్ర గాయాలు అవ్వగా స్థానికులు గమనించి హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించాలని వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మంగళవారం రోజున మృతి చెందినట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు.

## కళోత్సవాలు, టి. యల్. యం. మేళాలు విజయవంతం.

- టి ఎల్ యం మేళలు జమ్మికుంట తహశీల్దార్ మండల విద్యాశాఖ అధికారిని హేమలత ప్రారంభించారు.





కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:

తెలంగాణ సంస్కృతిని కళ్ళకు కట్టేటట్లుగా ప్రతిబింబించే విధంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలలో కళోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని ఎం హేమలత మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తి (క్రియేటివిటీ) ని వెలికితీయడమే ఉపాధ్యాయుల విధి అని అన్నారు. ఈ కళోత్సవాలలో , టి.ఎల్.ఎం మేలను నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని ఉన్నారు. జమ్మికుంట తహశీల్దార్ వెంకటరెడ్డి ప్రత్యేకంగా హాజరై టిఎల్ఎం మేలా లో భాగస్వాములు అయ్యారని తెలిపారు.ఇట్టి టి.ఎల్.ఎం.మేళాకు జమ్మికుంట మండలంలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారుచేసిన టిఎల్ఎం భోధనోపకరణాలను ప్రదర్శించి వారి ప్రతిభను కనబరిచారు.టి.ఎల్.ఎమ్ మేళాలో జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ మేళాలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల విజేతలను మండల విద్యాధికారిని హేమలత ప్రకటించారు. ప్రథమ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఆబాది), ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంట బాయ్స్, తృతీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనుగుల. విద్యార్థులు నిలిచారు.ఈ కళోత్సవాలు, టిఎల్ఎం మేలా కు ఆదిత్యం ఇచ్చిన జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు కు మండల విద్యాశాఖ అధికారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న మంత్రి వివేక్ వెంకటస్వామి



చెన్నూరు /మంచిర్యాల్ సెప్టెంబర్ 16(అక్షరం న్యూస్ (

చెన్నూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోటపల్లి మండలానికి చెందిన గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల అవసరాలు, అభివృద్ధి పనుల పురోగతి వంటి అంశాలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు.కార్యకర్తలుజికార్యకర్తల ఆవేదనలను శ్రద్ధగా విన్న మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి గ్రామంలో శక్తివంతమైన కమిటీలు ఏర్పాటు చేయాలని అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అంచనాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా విషయంలో రైతులను తప్పుదోవ పట్టించొద్దు

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్
- యూరియా విషయంలో ఈటెల వ్యాఖ్యలు సరికాదు.
- యూరియా కొరత పాపం కేంద్రానిదే.
- రాజకీయాలకంటే రైతుల ప్రయోజనాలు మాకు ముఖ్యం.
- యూరియా పై కేటీఆర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం..
- హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రణవ్.



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:
యూరియా విషయంలో బీఆర్ఎస్,బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని,యూరియా పాపం కేంద్ర ప్రభుత్వానిదేనని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 2 పట్టణాలు,5 మండలాల చెందిన 54,31,500/- విలువ చేసే 147 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాలకు యూరియా సరఫరాచేసేది కేంద్ర ప్రభుత్వం అని ఆది బీజేపీ ఎంపీలే చెప్పారని దానికి విరుద్ధంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని,కేవలం తెలంగాణనే కాకుండా పక్కన ఉన్న బీజేపీ,ఎన్డీయే కూటమి అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లో కూడా యూరియా కొరత ఉందని దానికి ఈటెల రాజేందర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రణాళికబద్ధంగా యూరియా సరఫరా కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, ఇప్పుడు కూడా పంపామని కేంద్రం నుండి రావాల్సిన యూరియా ఇవ్వలేదని అన్నారు.మరోవైపు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యూరియా విషయంలో పిట్ట కథలు చెప్తున్నారని,వారి మాటలు చూస్తే బీజేపి,బిఆర్ఎస్ ములాఖాత్ బయటపడుతుందని, కేటీఆర్ వ్యాఖ్యలు కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో అవినీతి జరిగిందని బహిరంగంగా ఒప్పుకున్నారని,కాళేశ్వరం విషయంలో చిన్న స్థాయి ఉద్యోగి దగ్గరే వందల కోట్లు దొరికితే ప్రాజెక్ట్ రూపకర్త అని చెప్పే కేసీఆర్,కేటీఆర్ దగ్గర ఇంకా ఎన్ని కోట్లు దొరుకుతాయి అని అన్నారు.మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని దానికి అనుగుణంగా రైతులకు ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశారని 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నారని మళ్ళీ యూరియా కోసం అడిగారని అన్నారు.రైతుల విషయంలో బిఆర్ఎస్,బీజేపీ చేస్తున్న రాజకీయం కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోదని రాజకీయాల కంటే రైతుల సంక్షేమం ప్రయోజనమే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు..

- సైదాపూర్ క్రాస్ రోడ్ లో తాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రణవ్.
- సింగాపురం నుండి డిల్లీ దాకా ఎదిగిన రైతు బిడ్డ.
- రాజ్యసభ సభ్యుడిగా హుజూరాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవలు.
- జయంతి వేడుకలకు భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు.



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:
హుజురాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి,విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,అభిమానులను ప్రణవ్ ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ,విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా పొనగంటి సంపత్

- పొనగంటి సంపత్ ను ఘనంగా సన్మానించిన మున్నూరు కాపు కుస్తులు..



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 16/అక్షర న్యూస్:**
**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పొనగంటి సంపత్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ నియామక పత్రాన్ని అందజేశారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి, సంపత్ ను మున్నూరుకాపు సంఘం మోత్కులగూడెం మున్నూరు కాపు సోదరులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపుల హక్కుల సాధన కోసం కాపుల ఐక్యత కోసం పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, అంజయ్య, శ్రీధర్, నీరటి సతీష్, దుర్గ రాము, మున్నూరు కాపు కులస్తులు పాల్గోన్నారు.**

## లారీ డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం..



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్ :-
లారీ డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం.. వివరాల్లోకి వెళితే కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం విలేజ్లో అడ్డు అదుపు లేకుండా మొరం తరలించే డంపర్ అర్ధాంతరంగా నిలిచిపోయింది. కేసముద్రం స్టేషన్ నుండి ఇటువైపుగా వెళ్లే లారీ రోడ్డు వెడల్పు లేని పక్షంలో విద్యుత్ స్తంభమును తాకడంతో లారీ డ్రైవర్ అప్రమత్తంతో లారీని నిలిపివేశారు. అంబులెన్స్ సైతం వెను తిరిగి ఇతర రోడ్డు మార్గంలో వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. గుంతల మయంగా ఉన్న రోడ్ల పట్ల వాహనాలు తీవ్ర ఇక్కట్లు పడే పరిస్థితి ఎదురవుతుంది. మరి అధికారులు నిద్రమత్తులో ఉన్నారా... ప్రజా పాలనలో ఇలాంటి పరిస్థితి అంటూ పలువురు ముక్కులేలుసుకుంటు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## చెన్నైకు తరలి వెళ్లిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు



కరీంనగర్/ జమ్మికుంట/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:
ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్(ఏఐఆర్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు చెన్నైకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17,18 వ తేదీ లలో చెన్నైలో 60వ వార్షిక సర్వసభ్య సమావేశం కలదని,భారతీయ రైల్వేలలో డిజిటలైజేషన్, పరివర్తనపై 2వ జాతీయ సమావేశం ఉందని తెలిపారు. అలాగే వారి న్యాయమైన డిమాండ్లు 8వ వేతన కమిషన్‌ను వెంటనే నియమించాలి. అని,పెన్షన్ నిబంధనల స్క్రాప్ చెల్లుబాటు 2025, అలాగే12 సంవత్సరాల తర్వాత ప్రయాణ పునరుద్ధరణ,రైల్వే ఆసుపత్రి సౌకర్యాలను బలోపేతం చేయడం,18 నెలల బకాయిలు చెల్లించాలని వారు కోరారు. డివిజనల్ అధ్యక్షుడు డాక్టర్ జి ఎస్ బాబురావు. డివిజనల్ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు. డివిజనల్ ట్రెజరర్ డి రాజేశ్వర్. డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె సంగమయ్య. లతోపాటు అన్ని శాఖల ఆఫీస్ బేరర్లు దాదాపు 65 మంది డెలిగేట్లు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

## మొక్కలు నాటుదాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం




జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 16: అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మండలంలోని కోమళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు సేవ్ ఓజోన్ సేవ్ ఎర్త్. సేవ్ ట్రీస్, సేవ్ లైఫ్ అంటూమంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విరివిగా మొక్కలను వాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యప్రకాష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,స్వప్న,రమ, సుధారాణి, ఆలం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



కరీంనగర్/ఇల్లందకుంట/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:
శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట గ్రామ దేవాలయం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టుట, స్వామివార్లను ఊరేగింపుగా పల్లకిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులు మన అందరి పైన ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి, ధర్మకర్తలు పరమేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి ,మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ మోహన్ ,మల్లారెడ్డి ఆలయ అర్చకులు దేవస్థాన సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వోడితల రాజేశ్వరరావు జయంతి

**వేడుకలలో పాల్గొన్న ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 16/అక్షరం న్యూస్:
మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితేల రాజేశ్వరరావు జయంతి సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల రాజేశ్వరరావు విగ్రహానికి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను నిబద్దత గల నాయకులుగ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ధర్మకర్తలు పరమేష్, మల్లేష్,కిషన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

## మనస్థాపంతో పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 16: తన తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమి తన పేరున మార్చుకోవడానికి గత ఏడు సంవత్సరాల నుండి రెవెన్యూ అధికారులు, కోర్టుల చుట్టూ తిరుగుతున్న తన పేరు మీద కాకపోవడంతో తీవ్రమనస్థాపానికి గురైన రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గోవర్ధనగిరిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ముసి పట్ల వెంకటయ్య (52) అనే రైతు తన తండ్రి పేరున ఉన్న వ్యవసాయ భూమి తన పేరు మీద కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై సోమవారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అనగాదు జిల్లా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజియంకు తరలిస్తుండగా మంగళవారం మృతి చెందాడు. మృతుని కుమారుడు ముసిపట్ల రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# కోట్లల్లో ఆదాయం వస్తున్నా తిప్పలే

- సామాన్యులకు సకాలంలో దక్కని దర్శనం
- విఐపిల సేవలో తరిస్తున్న పాలకవర్గం



తిరుమల,సెప్టెంబర్16అక్షరం న్యూస్)

ఎవరు అధికారంలోకి వచ్చినా సామాన్య భక్తుల పేరు చెప్ప, విఐపిల సేవల్లో టిటిడి తరిస్తోంది. భగవంతుడికి -భక్తుడికి మధ్యన టిటిడి గీత గీసింది. అదేపనిగా విఐపిలు రావడం,వారికి సమయంకేటాయించడం పరిపాటిగా మారింది. తిరుమలకు సంబంధించిన అనేక విషయాలను మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, మాజీ ఇవోలు గతంలో లేవనెత్తిన అంశాలను మూలన పడేశారు. రాజకీయంగా వాడుకోవడం ద్వారా సమస్యను గత టిడిపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. జగన్ ఐదేళ్ల పాలనలో అదే జరిగింది. ఇప్పుడుమళ్లా టిడిపి పాలనలోనూ అదే జరుగుతోంది. తిరుమల సమస్యలపై చర్చించకుండా కేవలం పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించరాదు. ఇదో రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరోటి కాదు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేక పోయారు. ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రణక్షేత్రంగా మారడం అవాంఛనీయం. ప్రజాసేవయే పరమావధిగా ఏర్పాటైన టిటిడి పాలక మండలి తర్వాత తర్వాత కాలంలో రాజకీయ నాయకులకు అధ్యాత్మిక విడిదిగా మారిపోయింది. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదతో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసముపార్జన చేసేందుకు వీలుగా విద్యా సంస్థలు నెలకొల్పి మానవ సేవే ప్రధానమని చాటారు. జంతు సంపదను, వృక్ష సంపదను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టి పర్యావరణహితానికీ కృషి సల్పారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల, తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసమంటూ ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్‌ను తర్వాత కాలంలో ఎత్తివేశారు. కోటానుకోట్ల సంపదపైనా, బంగారు, వజ్ర తదితర ఆభరణాల నిర్వహణపైనా ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో భక్తకోటికి తెలియచేయాలి. కోట్లాది రూపాయల సంపాదన పోగుపడుతున్నా అవన్నీ ఎక్కడికి పోతున్నాయో..సరైన రీతిలో వెచ్చిస్తున్నారో తెలియడం లేదు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి దర్శనానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తెచ్చారు. గంటలు, రోజలు తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడుతుంటే, విఐపిలు స్వేచ్ఛగా, సులువుగా దర్శనం చేసుకుని వెళుతున్నారు. వీటిని సరిదిద్దుకుని ముందుకు సాగాల్సిన అసవరం ఉంది.

## కిమ్ తలచుకుంటే పేర్లకు కొదవా?

**ఐస్‌క్రీమ్పేరునుకడా మార్చేసిన ఘనుడు**



న్యూఢిల్లీ,సెప్టెంబర్16((అక్షరం న్యూస్)

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా..అన్నది సామెత. ఉత్తర కొరియా ఇందుకు అతీతంకాదు. ఎందుకంటే ఇక్కడి నయింత ఏది చెబితే అదే జరుగుతుంది. జరిగి తీరాలి కూడా. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు ఎందుకో ఐస్ క్రీమ్ మీద కోపం వచ్చింది. వెంటనే ఓ నిర్ణయం తీసుకొన్నారు. ఏకంగా దాని పేరునే మార్చేశారు. సాంస్కృతిక నియంత్రణ కోసం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు- అక్కడి ప్రభుత్వం చెబుతోంది. అంతేకాదు.. పనిలోపనిగా మరికొన్ని ఫేమస్ పదార్థాల పేర్లను కూడా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా 'ఐస్‌క్రీమ్' అనేది ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే పేరు. కానీ, ఉత్తరకొరియా అధినేత మాత్రం ఈ పేరు వల్ల విదేశీ ప్రభావం ప్రజలపై పడుతుందని అనుమానించారు. దీంతో ఉత్తరకొరియా భాషలో 'ఎసుకిమో'గా మార్చేశారు. లేకపోతే ఇయోరియెంబోసెంగిగా పిలవాలని మినహాయింపు ఇచ్చారు. వీటికి 'ఐసు మిఠాయి' అని అర్థం. ఈ విషయాన్ని డెయిలీ ఎన్‌కే పత్రిక పేర్కొంది. దక్షిణ కొరియా, పశ్చిమదేశాల పదాలను దేశ భాష నుంచి తొలగించడమే దీని లక్ష్యంగా వెల్లడించింది. ప్రస్తుతం ఉత్తరకొరియా లోని టూర్ గైడ్లకు వాన్సన్ సహా పలు ప్రదేశాల్లో మూడు నెలల శిక్షణ ప్రారంభించింది. దానిలోభాగంగా విదేశీ పర్యాటకులతో మాట్లాడే సమయంలో కూడా ఎటువంటి ఇంగ్లిష్ పదాలు రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలో వెల్లడించారు. అయితే విదేశీ పర్యాటకులతో అలా ఎలా మాట్లాడతామంటూ వారు తలలు పట్టుకొంటున్నారు. కిమ్ చెప్పాక చేయడం మినహా మరో ఆప్షన్ లేకపోవడంతో.. శిక్షణలకు హాజరవుతున్నారు.

సాధారణంగా ఆర్కిటిక్, అలాస్కా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, సైబీరియాల్లో ఎస్కిమో అనే జాతి ఉందని మనకు తెలుసు. తాజాగా 'ఎసుకిమో' పదం కూడా దానిని పోలి ఉండటంతో గందరగోళం నెలకొంది.మరికొన్ని పదార్థాల పేర్లలో కూడా మార్పులు..ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమైన హామ్‌బర్గ్ పేరును కూడా కిమ్ మార్చేశారు. దీనిని డాజిన్-గోగి గియోపాంగ్‌గా పిలవాలని ఆదేశించారు. గ్రౌండ్ బీఫ్‌తో రెండు బ్రెడ్లు అని అర్థం. కారియోకి మెషిన్ల పేరును కూడా ఉత్తరకొరియా నియంత మార్చేశారు. పర్యాటకులు తమ దేశంలో ఉన్నప్పుడు వారు దక్షిణ కొరియా పదాలు వాడకుండా నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇటీవల కంగ్వాన్ ప్రావిన్స్‌లోని బీచ్ వద్ద వాన్సన్ అనే విలాసవంతమైన రిసార్ట్ హబ్‌ను అభివృద్ధి చేశారు. దీని అధికారి ఒకరు మాట్లాడుతూ విదేశీ ప్రభావం నుంచి ఉత్తర కొరియా వాసులను రక్షిస్తూ టూరిజాన్ని ప్రమోట్ చేయడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. గైడ్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 21న మొదలైంది. దీనిని ఆ దేశ వర్కర్స్ పార్టీ క్యాడర్ డిపార్ట్‌మెంట్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోంది. వాన్సన్ అంతర్జాతీయ టూరిజమ్ హబ్‌గా మారుతుందని కిమ్ భావిస్తున్నారు.

# విమోచనంటేనే పాలకుల్లో వణుకు !




హైదరాబాద్,సెప్టెంబర్16అక్షరం న్యూస్)

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళు లు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం - రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు

సరికాదు. ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదనలు, విమర్శలు సాగుతుండేవి. అయినా తెలంగాణలో కూడా విమోచనో త్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించిం ది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. హైదరాబాద్ సంస్థానంలో అరాచకాన్ని సృష్టించిన ఖాసీం రజ్వీ, లక్షా 50వేల మంది రజాకార్ సైన్యాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో విధ్వంసం, అరాచకం, దోపిడీ, హత్యాకాండ చేయడం, మహిళలపై అత్యాచారాలు, పురుషులను చంపడం వంటివన్నీ జరిగాయి. దీనిని తెలియచేయడం ఏదో మతానికి వ్యతిరేకం ఎలా అవుతుందో పాలకులు చెప్పాలి. బ్రిటిషర్లు, అంతుకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

# విమోచనపై మాటమార్చిన నేతలు

**తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం**

**బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు**



హైదరాబాద్,సెప్టెంబర్16(అక్షరం న్యూస్)

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

## కూలీ ఓటీటీ విడుదల



రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం కూలీ. ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో నాగార్జున విలన్ పాత్ర పోషించారు. ప్రస్తుతం ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగుతో పాటు- తమిళం, మలయాళం కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమా నుంచి పాటలతో పాటు- వీడియోలను ఒక్కొక్కటిగా యూట్యూబ్ వేదికగా వదులుతున్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇస్తూ ఒకిజినల్ సౌండ్ ట్రాక్ విడుదల చేశారు.

## మిరాయ్..మహాబలుడు కాపీయా

**తాజా వివాదం చక్కర్లు**




తేజ సజ్జా హీరోగా, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన 'మిరాయ్' సినిమా తెలుగు ఇండస్ట్రీలో సంచలనం రేపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతోంది. ఈ మూవీ మంచి కలెక్షన్స్ దక్కించుకుంటుంది. తొలి రోజు రూ. 27.2 కోట్లు వసూళ్లు రాబట్టగా, రెండో రోజు రూ.28.4 కోట్లు-, మూడో రోజు రూ.81.2 కోట్ల వసూళ్లు రాబట్టింది. వారాంతం వరకు 'మిరాయ్' రూ.100 కోట్ల మార్క్ దిశగా దూసుకుపోతోంది. కథ, యాక్షన్ సీక్వెన్స్‌లు, విజువల్ ఎఫెక్ట్స్ గురించి ప్రేక్షకులు విశేషంగా చర్చిస్తున్నారు.అయితే సినిమా విజయం మధ్యలోనే సోషల్ మీడియాలో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. నెటిజన్ రవి వల్లభనేని టీ-÷-వట్ చేస్తూ.. 'మిరాయ్' సినిమా 1969లో విడుదలైన సూపర్ స్టార్ కృష్ణ నటించిన 'మహాబలుడు' సినిమా మక్కీకి మక్కీ కాపీలా ఉందని కామెంట్ చేశారు. అంతే కాదు, ఆ సినిమా యూట్యూబ్ లింక్ కూడా షేర్ చేశారు. దీంతో ఈ అంశం వైరల్‌గా మారింది. ఈ క్రమంలో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు 'మిరాయ్ డైరెక్టర్ త్రివిక్రమ్ శిష్యుడిలా ఉన్నాడు అని అంటుండగా, మరి కొందరు మహాబలుడు, మిరాయ్‌లకు ఎలాంటి పోలిక లేదు. కథ, క్యారెక్టర్స్, సెంటిమెంట్ వేరు. ఇది కేవలం బురద జల్లడమే అని కొట్టిపారేస్తున్నారు. వివాదం ఒక వైపు కొనసాగుతుంటే, మరో వైపు సినీ ప్రముఖులు మాత్రం 'మిరాయ్' ని ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా రామ్ గోపాల్ వర్మ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. రూ.400 కోట్ల బడ్జెట్ ఉన్న సినిమాల కంటే కూడా బెటర్‌గా ఉన్నాయని ప్రశంసించారు. మంచు మనోజ్ విలన్‌గా నటించడం తప్పు అనుకున్నానని, కానీ సినిమా చూసిన తర్వాత తనకే తానే చెంపదెబ్బలు కొట్టుకున్నానని సరదాగా టీ-÷-వట్ చేశారు. మొత్తానికి 'మిరాయ్' బాక్సాఫీస్ దగ్గర రికార్డులు సృష్టిస్తూనే, కాపీ వివాదంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

## హాంకాంగ్ ను చిత్తు చేసిన లంక

ఆసియాకప్ లో గత ఎడిషన్ రన్నరప్ శ్రీలంక జోరు కొనసాగిస్తోంది. వరుసగా రెండో విజయాన్ని సాధించి, టోర్నీలో సూపర్-4కి మరింత చేరువైంది. సోమవారం దుబాయ్ లో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై 4 వికెట్లతో కాస్త చెమటోడ్చి విజయం సాధించింది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 149 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖత్ ఖాన్ సూపర్బ్ ఫిఫ్టీ (38 బంతుల్లో 52 నాటౌట్, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దుష్మంత చమీరకు రెండు వికెట్లు దక్కాయి. ఛేజింగ్ ను లంక.. 18.5 ఓవర్లలో 6 వికెట్లకు 153 పరుగులు చేసి, పూర్తి చేసింది. ఓపెనర్ పతుమ్ నిసాంక అద్భుత అర్ధ సెంచరీ (44 బంతుల్లో 68, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) తో సత్తాచాటి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో యాసిమ్ ముర్తుజా కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫలితంతో మూడు మ్యాచ్ ల్లోనూ ఓడిన హాంకాంగ్ టోర్నీ నుంచి ఔట్ అయింది. గ్రూప్-బిలో సూపర్-4కి చేరేందుకు లంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లకు చాన్స్ ఉంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ మంచి బ్యాటింగ్ పనితీరును ప్రదర్శించింది. ముఖ్యంగా ఓపెనర్లు జీషాన్ అలీ (23), అన్షీ రాత్ (48) చక్కని పునాది వేశారు. వీరిద్దరూ తొలి వికెట్ కు 41 పరుగులు జోడించారు. ఆ తర్వాత నిజఖత్ అద్భుతమైన బ్యాటింగ్ చేశాడు. లంక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని, 36 బంతుల్లోనే ఫిఫ్టీ బాదాడు. అన్షీ కూడా వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదడంతో స్కోరు బోర్డు వేగంగానే కదిలింది. అయితే కీలక దశలో లంక బౌలర్లు వికెట్లు తీయడంతో హాంకాంగ్ భారీ స్కోరు చేయలేక పోయింది. పసికూన హాంకాంగ్ పై ఓ మాదిరి ఛేజ్ చేయడానికి లంక తడబడింది.

# పవన్ కళ్యాణ్ ఓజికి హైప్ ప్రమోషన్స్‌లో బిజీగా ప్రియాంక అరుళ్




టాలీవుడ్‌లో విడుదలకు సిద్ధంగా ఉన్న చిత్రం.. 'ఓజి'. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాపై హైప్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ప్రియాంక అరుళ్ మోహన్ ఎంట్రీతో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇప్పటికే ప్రియాంక పై విడుదలైన సాంగ్స్, కొన్ని విజువల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మంచి బజ్ క్రియేట్ చేశాయి. తన గ్లామరస్ ప్రెజెన్స్‌తో పాటు, పవన్ కళ్యాణ్‌తో ఉన్న స్క్రీన్ కెమిస్ట్రీక్రి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఆమె ఇప్పుడు సినిమా ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రియాంక తాజాగా ఓజి ప్రమోషన్స్ కోసం బయటికొచ్చి ప్రింట్ మీడియా, వెబ్ మీడియా లకు ఇంటర్వ్యూలు ఇస్తూ చిత్రంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. దీంతో ఈ చిత్రం ప్రమోషన్ల అసలైన జోరు మొదలైందని చెప్పవచ్చు. ఇకపై ప్రియాంకతో పాటు- మిగతా ప్రధాన నటీ-నటు-లు కూడా ఈ ప్రమోషన్లలో భాగం కానున్నట్లు- సమాచారం. ఇక ఈ సినిమా పాన్-ఇండియా లెవెల్‌లో తెరకెక్కుతున్న నేపథ్యంలో, ఇతర భాషల్లో కూడా ప్రమోషన్స్ ఎలా ఉంటాయన్నదే ఇప్పుడు ఫ్యాన్స్‌లో కుతూహలంగా మారింది. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఆయన ఎంట్రీతో ఓజికి హిందీ లోను మంచి మార్కెట్ ఏర్పడింది. అందుకే హిందీలో ప్రత్యేక ప్రమోషన్లు ఎ÷-లాన్ చేస్తున్నారా? అన్న ప్రశ్న ఇప్పుడు అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడిప్పుడే మొదలైన ప్రమోషన్లతో సినిమా హంగామా మరింత పెరిగేలా కనిపిస్తుంది. రాబోయే రోజుల్లో ఓజి టీ-మ్ నుంచి ఇంకా పెద్ద ప్రమోషనల్ ఈవెంట్స్, స్పెషల్ ఇంటర్వ్యూలు, మ్యూజిక్ ఈవెంట్, ప్రీ-రిలీజ్ ఫంక్షన్ లాంటివి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఈ ప్రమోషన్ లు కలిపి సినిమా కోసం ప్రేక్షకుల అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లడం ఖాయం.

# టీమిండియా జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్




టీమిండియా జెర్సీ కొత్త స్పాన్సర్ పై ఉత్కంఠ వీడింది. భారత క్రికెట్ జట్టు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ బీసీసీఐ తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం 2027 వరకు కొనసాగుతుంది. ఆన్‌లైన్ బెట్టింగ్‌కు సంబంధించిన ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షల కారణంగా, డ్రీమ్11తో కాంట్రాక్టును బీసీసీఐ మధ్యలోనే రద్దు చేసుకుంది. అనంతరం భారత్ ఎలాంటి స్పాన్సర్ లేకుండానే ఆసియా కప్ ఆడేందుకు వెళ్లడం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు జెర్సీ స్పాన్సర్‌గా అపోలో టైర్స్ డీల్ కుదుర్చుకుంది. కొత్త ఒప్పందం ప్రకారం అపోలో టైర్స్ ఒక్కో మ్యాచ్‌కు బీసీసీఐ క్రికెట్ బోర్డుకు ?4.5 కోట్లు చెల్లిస్తుంది, ఇది డ్రీమ్11 గతంలో అందించిన ?4 కోట్లను మించిపోయింది. గత డీల్ కంటే ఇప్పుడు ఒక్క మ్యాచ్ ద్వారా రూ.50 లక్షలు అధికంగా బీసీసీకి లాభం చేకూరనుంది. భారత్ బిజీగా అంతర్జాతీయ షెడ్యూల్‌ను కలిగి ఉండటంతో, ఈ ఒప్పందం టైర్ల దిగ్గజానికి భారీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపును ఇస్తుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం భారత క్రికెట్‌లో అత్యంత విలువైన స్పాన్సర్‌షిప్ ఒప్పందాలలో ఒకటిగా పరిగణిస్తారు. సెప్టెంబర్ 16న స్పాన్సర్‌షిప్ బిడ్డింగ్ నిర్వహించారు. ఇక్కడ అపోలో టైర్స్ ఈ ఒప్పందాన్ని పొందడానికి ఇతర పోటీదారులను అధిగమించింది. ఇతర బలమైన పోటీదారులలో కాన్వా, జెకె టైర్ ఉన్నాయి. అయితే బిర్లా ఆప్టస్ పెయింట్స్ ప్రారంభంలో ఆసక్తి చూపించినా, చివరకు అధికారిక బిడ్‌ను దాఖలు చేయలేకపోయింది.డ్రీమ్11 వివాదం తర్వాత, బీసీసీఐ ఈసారి మరింత జాగ్రత్తగా వ్యవహరించింది. బెట్టింగ్, జూదం, క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ గేమింగ్, పొగాకులకు సంబంధించిన కంపెనీలు పాల్గొనడాన్ని బీసీసీఐ నిషేధించింది. అదనంగా, ఇప్పటికే స్పోర్ట్‌వేర్, బ్యాంకింగ్, నాన్-ఆల్కహాలిక్ పానీయాలు, బీమా, అభిమానులు, వినియోగదారుల మన్నికైన వస్తువుల వంటి విభాగాలలో భాగస్వామ్యం కలిగి ఉన్న సంస్థలను ఈ ప్రక్రియ నుండి మినహాయించారు.స్పాన్సర్‌షిప్ బిడ్‌ల కోసం బీసీసీఐ 2 స్పష్టమైన విభాగాలలో ఆంక్షలు విధించింది. ఒకటి నిషేధిత బ్రాండ్ కేటగిరీలు, బ్లాక్ చేసిన బ్రాండ్ కేటగిరీలు.నిషేధిత కేటగిరీలలో ఏ పరిస్థితుల్లోనూ పాల్గొనకూడని కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. ఇవి ఆల్కహాల్ ఆధారిత ఉత్పత్తులు, బెట్టింగ్, జూదం సర్వీసెస్, క్రిప్టోకరెన్సీ వెంచర్లు, ఆన్‌లైన్ మనీ గేమింగ్ లేదా ఆన్‌లైన్ గేమింగ్ చట్టం 2025 కింద నిషేధిత కార్యకలాపాలు, పొగాకు ఉత్పత్తులు, ప్రజల నైతికతకు అభ్యంతరకరమైన బ్రాండ్‌లు (అంటే వయోజన కంటెంట్) ఉన్నాయి.. బ్లాక్ చేసిన కేటగిరీలలో భారత క్రికెట్ జట్టు ఇప్పటికే భాగస్వామ్యం కలిగి ఉన్న రంగాలు ఉన్నాయి. అంటే ప్రస్తుత స్పాన్సర్ కాకపోతే ఈ పరిశ్రమల నుండి కొత్త బిడ్డర్‌లను అంగీకరించడం లేదు. ఇందులో అథ్లెజర్, స్పోర్ట్‌వేర్ (అడిడాస్), బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, నాన్-ఆల్కహాలిక్ కోల్డ్ బెవరేజెస్ , ఫ్యాన్లు, మిక్సర్‌ల వంటి గృహోపకరణాలు (ఆటమ్‌బర్గ్ టెక్నాలజీస్), బీమా వంటివి ఉన్నాయి.

## ప్రభాస్‌తో ప్రశాంత్‌వర్మ మూవీ

**జత కుదరిందంటూ మూవీ టాక్**

జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్న రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే మారుతి దర్శకత్వంలో హర్రర్ కామెడీగా రూపొందుతోన్న రాజాసాబ్ త్వరలో విడుదలకు సిద్ధమవుతుతండగా, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, ప్రశాంత్ నీల్ సలార్ పార్ట్ 2, హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడికల్ వార్ డ్రామా ఫౌజీ, నాగ అశ్విన్ కల్కి పార్ట్2 సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికరమైన అప్డేట్ వినిపిస్తోంది. హనుమాన్ సినిమాతో దేశ వ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ తో ప్రభాస్ కొత్త సినిమా త్వరలోనే ప్రారంభం కానుందని తెలుస్తోంది. కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ విజువలైజేషన్ పనులను పూర్తి చేశాడని ఇండస్ట్రీలో చర్చ సాగుతోంది. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్, ప్రతి షాట్ ముందే డిజైన్ చేయబడి ఉన్నట్లు- సమాచారం. దీంతో షూటింగ్ ప్రారంభమైన తర్వాత కూడా ఈ ప్రణాళిక ప్రకారం సమర్థంగా పని చేయగలరని అంటున్నారు.ఈ సినిమాకు ప్రస్తుతం 'బ్రహ్మ రాక్షస్'అనే వర్కింగ్ -టైటిల్ వినిపిస్తోంది. అయితే, -టైటిల్ మారే అవకాశాలు కూడా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న 'హను-మాన్' సీక్వెల్ 'జై హను-మాన్' పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. సినిమాటిక్ యూనివర్స్‌లో ఇది రెండవ పెద్ద చిత్రం కావడం విశేషం. సినిమా హిస్టరీ బుక్స్‌కాంతార' ఫేం రిషబ్ శెట్టి హనుమంతుడిగా కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. ప్రభాస్ అభిమానులు ఆయన ఈ కొత్త సినిమాతో మరోసారి భారీ విజయాన్ని అందిస్తాడని ఆశగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ ప్రారంభం కాగానే మరిన్ని అధికారిక వివరాలు వెలువడే అవకాశముంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609